RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 00 | సంచిక: 0 | సోమవారం, 02 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

- ఏడుగురు మావోయిస్టుల మృతి
- నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు సహా ఏడుగురు నక్సల్స్ మృతి
- ఏజెన్సీ ప్రాంతంలో హై అలర్ట్
- విస్తృతంగా పోలీసుల తనిఖీలు








ములుగు జిల్లా ప్రతినిధి, తెలంగాణసేన న్యూస్ : అడవిలో అలజడి%ొ% దండకారణ్యం ఒక్కసారిగా దద్దరిల్లింది.. తుపాకుల మోతలతో రక్తమోడుతోంది. పచ్చని అటవీప్రాంతం ఎరుపెక్కుతోంది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం వరుస ఎన్‌కౌంటర్లతో రక్తసిక్తమయిన విషయం తెలిసిందే.. తాజాగా.. తెలంగాణలోని ములుగు జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ములుగు జిల్లాలోని ఏటునాగారం మండలం చల్పాక సమీప అడవుల్లో మావోయిస్టు %-% గ్రేహౌంబ్స్ బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ భారీ ఎన్ కౌంటర్‌లో బద్రు (35), మధు (43), కరుణాకర్ (22), జై సింగ్ (25), కిషోర్ (22), కామేష్ (23), జమున (23), ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. సరిగ్గా వారం రోజుల క్రితం ఇద్దరు ఆదివాసీలను ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు, పంచాయతీ కార్యదర్శి, అతని అన్నను హత్య చేశారు. వారం తిరగకముందే.. ఏడుగురు మావోయిస్టులు ఎన్కౌంటర్ లో చనిపోయారు.

ఆదివాసీల హత్య అనంతరం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు భారీ కూంబింగ్ నిర్వహించారు.. ఈ క్రమంలోనే.. చల్పాక సమీప అడవుల్లో పోలీసు జవాన్లకు.. మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనాస్థలంలో రెండు -47 రైఫిల్స్, భారీ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ హతమైనట్లు పేర్కొంటున్నారు. ఏజెన్సీలో హై అలర్ట్ ములుగు జిల్లాలోని ఏజెన్సీ అడవి గ్రామీణ ప్రాంతాలలో హై అలర్ట్ నేలకొంది. ఏటూరు నాగారం చల్పాక ద%శీ%డకారణ్యంలో జరిగిన ఎన్కౌంటర్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. తెలంగాణ చతిస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలతో పాటు. భద్రాద్రి కొత్తగూడెం. నర్సంపేట ఇల్లందు. భూపాలపల్లి . మహాదేవపూర్. ములుగు. తదితర మార్గాల్లో పోలీసులు ఆదివారం ఉదయం నుంచే విస్తృతంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు.

## రైతు భరోసా.. సంక్రాంతి తర్వాత

- అసెంబ్లీలో చర్చించి విధివిధానాల ఖరారు
- మారీచులు చెప్పే అబద్ధాలను నమ్మొద్దు
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన 2023 వానాకాలం రైతుబంధు సాయాన్ని మేం చెల్లించాం
- 7,625 కోట్లను తొలి విడతగా అందించాం
- మేం వచ్చేనాటికి రూ.7లక్షల కోట్ల అప్పులు
- ఐనా.. రుణమాఫీ పథకాన్ని అమలు చేశాం
- నాలుగు విడతల్లో 20,616.89 కోట్ల మాఫీ



హైదరాబాద్, డిసెంబరు 1 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా పథకాన్ని అందించి తీరతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో భరోసా సొమ్మును జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం అమలుకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేసేందుకు ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని గుర్తు చేశారు. ఉపసంఘం చేసే సూచనలపై ఈ నెలలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో చర్చించి, విదివిధానాలను ఖరారు చేస్తామన్నారు. సోనియాగాంధీ గ్యారెంటీగా చెబుతున్నానని, ఈ విషయంలో ఏ మారీచులు వచ్చి అబద్ధాలు చెప్పినా నమ్మవద్దని అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. రైతుభరోసా పథకంపై ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలను మారీచులు, రాక్షసులతో పోల్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబరు 28 నుంచి 30 వరకు నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు మంచి ఆదరణ వచ్చిందన్నారు. రైతుల ఆశీర్వాదం, సంపూర్ణ మద్దతుతో ఈ ప్రభుత్వం ఇంకా తొమిదేళ్లు ఎన్నో విజయాలు సాధిస్తుందని తనకు సంపూర్ణ విశ్వాసం కలిగిందన్నారు. “తెలంగాణ ఏర్పడే నాటికి ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో, రూ.69 వేల కోట్ల అప్పులతో కేసీఆర్‌కు రాష్ట్రాన్ని అప్పగించింది. అలాంటి రాష్ట్రాన్ని 2023 డిసెంబరులో కాంగ్రెస్ మళ్లీ అధికారం చేపట్టే నాటికి రూ.7 లక్షల కోట్ల అప్పు, ప్రతినెలా వడ్డీలు, అసలు కలిపి రూ.6,500 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితికి తీసుకువచ్చారు.” అని సీఎం రేవంత్ అన్నారు. ప్రజలపై అప్పుల భారం మోపలేదని, అద్భుతమైన పరిపాలనను అందిస్తున్నామని, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చామని అప్పటి ప్రభుత్వం సందర్భం వచ్చినప్పుడల్లా దాడులు చేసిందని ఆరోపించారు. అందుకే తాము అధికారం చేపట్టిన తరువాత ఆస్తులు, అప్పులు, విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులపై వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించేందుకు శ్వేతపత్రం విడుదల చేశామని తెలిపారు. అప్పులను చూసి అ?ధైర్యపడకుండా.. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు హరిత విప్లవం, సాగునీరు, ఉచిత విద్యుత్, రాయితీతో ఎరువులు, పండిన పంటలకు సబ్సిడీ, ఆహార భద్రత చట్టం, పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ పథకం దాకా కాంగ్రెస్ పార్టీయే అమల్లోకి తెచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. రైతులు, రైతు కూలీలను దృష్టిలో పెట్టుకుని వాటికి చట్టబద్ధత కల్పించిందన్నారు. అయితే వీటివల్ల రైతుల జీవితాల్లో మార్పులు పూర్తిస్థాయిలో రాలేదని, గత పాలకుల నిర్లక్ష్యం, అకాల వర్షాలు, కరువు ఇందుకు కారణమని అన్నారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఎగ్గొట్టిన 2023 వానాకాలం రైతుబంధు సాయాన్ని తాము అందజేశామని చెప్పారు. 2024 జనవరిలో ప్రారంభించి మార్చి వరకు రూ.7,625 కోట్లను మొదటి విడతగా అందించామన్నారు. ఆ తరువాత ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని రైతులకు మాట ఇచ్చామని, దాని ప్రకారం 25 రోజుల్లోనే రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో కలిపి 25,35,964 మంది రైతు కుటుంబాలకు రూ.20,616.89 కోట్ల రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాష్ట్రంలోనూ ఎవరూ ఇప్పటివరకు ఇంత తక్కువ కాలంలో ఇంత పెద్దమొత్తంలో రుణమాఫీ చేయలేదని అన్నారు.



సీఎంరేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం.

## సమగ్ర కుటుంబ సర్వే, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి నారాయణ గురు స్ఫూర్తి

- ♦ నారాయణ గురు స్ఫూర్తి తో సమానత్వం, మానవత్వం కలిగిన సమాజాన్ని నిర్మిద్దాం
- ♦ నారాయణ గురు ఓపెన్ యూనివర్సిటీ సెమినార్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : మానవజాతికి ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు అదే మానవత్వం, సమానత్వమని సందేశం ఇచ్చి.. కేరళ తో పాటు.. యావత్ భారతదేశాన్ని ప్రభావితం చేసిన శ్రీ నారాయణ గురు స్ఫూర్తి తో తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం కేరళ రాష్ట్రం కొల్లం లోని నారాయణ గురు ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నారాయణ గురు ఇంటర్నేషనల్ లిటరసీ, కల్చరల్ ఫెస్టివల్ లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానికంగా నిర్వహించిన సెమినార్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డిప్యూటీ సీఎం ప్రసంగించారు. నారాయణ గురు జీవితాన్ని, బోధనలను స్మరించేందుకు కొల్లం కు చేరుకోవడం తనకు ఒక విలువైన అవకాశం, గొప్ప గౌరవమని డిప్యూటీ సీఎం తెలిపారు. సమానత్వంపై నారాయణ గురుకు ఉన్న ధృడమైన అభిప్రాయం, మానవత్వం, సమానత్వం అనే సందేశాలు నేటి కాలంలో ప్రధానంగా మారాయని తెలిపారు. నారాయణ గురు ఒక ఆధ్యాత్మిక నాయకునికి మించిన వారని ఒక సంస్కరణ వాది, తత్వవేత్త మరియు విప్లవకారుడు అని అభివర్ణించారు. కేరళ సమాజంలోని వివిధ కులాల్లో అన్యాయాలను నిర్మూలించడం ద్వారా ఆయన సమాజాన్ని సరికొత్తగా తీర్చిదిద్దారని వివరించారు. అరువిప్పురం శ్రీ శివాలయం స్థాపన ఆయన చేసిన సాధారణ ఆధ్యాత్మిక చర్య కాదు అది కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక సాహసోపేతమైన ప్రకటన అని తెలిపారు. ఈ ప్రకటన కేవలం కేరళనే కాదు భారతదేశ మొత్తాన్ని ప్రభావితం చేసింది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు, నారాయణ గురు ల మధ్య పోలికలు ఉన్నాయని అన్నారు. నారాయణ గురును స్మరించుకునే సందర్భంలో మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం సముచితం అని తెలిపారు. నారాయణ గురు సమాజంలోని మార్పును స్ఫూర్తి పరచగా, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని స్థిరపరిచారని తెలిపారు. ఇద్దరి వారసత్వాలు మన దేశ చరిత్రలో న్యాయానికి, సమానత్వానికి కొండంత ఆధారంగా నిలిచాయని తెలిపారు. కేరళ రాష్ట్ర సామాజిక పురోగతికి నారాయణ గురు నేత్రుత్వం ప్రధాన కారణం అని అభివర్ణించారు. విద్యనే విముక్తికి మార్గమని కేరళను విద్యావంతమైన, ఆరోగ్యకరమైన మరియు లింగ సమానత్వం కలిగిన ఒక రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నారాయణ గురు పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య ఆలోచనల్లో సారూప్యత ఉందని తెలిపారు. తెలంగాణలో కొమురం భీం, చాకలి ఐలమ్మ నారాయణ గురు తరహాలోని సమానత్వం కోసం తిరుగుబాటు చేశారని వివరించారు. ఈ రెండు ప్రాంతాలు సమానత్వం, న్యాయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి అని తెలిపారు.

ఆధునిక భారతదేశంలో విభజనలపై నారాయణ గురు సమైక్యత సందేశం మరింత కీలకంగా మారింది అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం ముందుకు సాగాలి సామాజిక, ఆర్థిక సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. నారాయణ గురు కేవలం ఒక కల మాత్రమే కనలేదు, ఆ కలను నిజం చేసేందుకు సాహసోపేతమైన చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇప్పుడు మన కర్తవ్యం ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం, విభజనలను అధిగమించి ప్రతి ఒక్కరూ న్యాయంగా గౌరవంగా జీవించే సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నారాయణ గురు జీవిత స్ఫూర్తిని మనమంతా స్వీకరించి సమానత్వం, న్యాయం, మానవత్వం కలిగిన సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ విధంగా మనం కేవలం ఆయనకు గౌరవం ఇవ్వడమే కాదు మన



భారతదేశానికి ఉన్న ప్రత్యేకతను కూడా ఉజ్వలంగా నిలిపే బాధ్యతను మనందరం నిర్వర్తించినట్లు అవుతుందని తెలిపారు.

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా

### ఆయన వర్ధంతి సందర్భంగా తీవ్ర భావోద్వేగం



హైదరాబాద్ : మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీసు కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం నాడు ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్ ను కలిశారు. వారిని కలుసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తమ కూమార్తె ప్రియాంక వైద్య విద్య అభ్యసించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి... కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ పార్టీ పోలీసు కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ తనోబా తదితరులు పాల్గొన్నారు.

## ఇక దేశ ఆర్థిక అభివృద్ధి ఉండబోదు

న్యూ డిల్లీ డిసెంబర్ 1 : భారత స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయి 5.4 శాతానికి చేరుకుందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం అన్నారు. రైతులు, కార్మికులు, మధ్యతరగతి, పేదలు ఆర్థికంగా అవస్థలు ఎదుర్కొంటుంటే, ప్రయోజనాలు కొంతమంది బిలియనీర్లకే పరిమితమైతే భారత ఆర్థిక వ్యవస్థ పురోగమించబోదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.“ భారతదేశం స్థూల జాతీయోత్పత్తి వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయికి, అంటే 5.4%కి పడిపోయింది. విషయమేమిటంటే భారత ఆర్థిక వ్యవస్థ కేవలం కొద్దిమంది బిలియనీర్లకు మాత్రమే ప్రయోజనాలు అందుతున్నంత కాలం రైతులు, కార్మికులు, మధ్యతరగతి మరియు పేదలు వివిధ ఆర్థిక సమస్యలతో పోరాడుతున్నంత కాలం భారత ఆర్థిక వ్యవస్థ పురోగమించదు” అని కాంగ్రెస్ నాయకుడు ‘ఎక్స్’ లో (ఇదివరకటి ట్విట్టర్) పోస్ట్ చేశారు. బంగాళదుంపలు, ఉల్లి ధరలు దాదాపు 50 శాతం పెరగడంతో రిటైల్ ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరిగిందని, రూపాయి విలువ 84.50కి పడిపోయిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.“ఈ వాస్తవాలను పరిశీలించండి, పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో గమనించండి: రిటైల్ ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠ స్థాయి 6.21 శాతంకి



పెరిగింది. గతేడాది అక్టోబర్‌తో పోలిస్తే ఈ ఏడాది బంగాళదుంపలు, ఉల్లిపాయల ధరలు దాదాపు 50 శాతం పెరిగాయి. రూపాయి కనిష్ట స్థాయి 84.50కి చేరుకుంది. నిరుద్యోగం ఇప్పటికే 45 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టింది’ అని రాహుల్ అన్నారు. గత ఐదేళ్లలో కూలీలు, ఉద్యోగులు, చిన్న వ్యాపారుల ఆదాయం స్తంభించిపోయింది లేదా గణనీయంగా తగ్గిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.“మొత్తం అమ్మకాలలో అందుబాటు ధరల గృహాల వాటా గత ఏడాది 38 శాతం నుండి 22 శాతానికి పడిపోయింది. ఎఫ్‌ఎంసిజి ఉత్పత్తులకు ఇప్పటికే డిమాండ్ తగ్గుతోంది. గత 10 ఏళ్లలో కార్పొరేట్ పన్ను వాటా 7 శాతం తగ్గగా, ఆదాయపు పన్ను 11 శాతం పెరిగింది. నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగ వాటా 50 ఏళ్లలో కనిష్ఠంగా 13 శాతానికి పడిపోయింది. ఇటువంటి పరిస్థితిలో, కొత్త ఉద్యోగ అవకాశాలు ఎలా సృష్టించబడతాయి? ”అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

## ఎన్కౌంటర్ పై విచారణ జరిపించాలి

### – పౌర హక్కుల సంఘం డిమాండ్




ఏటూర్ నాగారం ల జరిగిన ఎన్కౌంటర్ మృతులకు నిపుణులు అయిన వైద్యులచే శవ పరీక్షలు జరిపించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని, అలాగే ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టుల పై విష ప్రయోగం జరిగినట్లుగా తమకు సమాచారం అందుతుందని పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఎన్కౌంటర్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఈ ఎన్కౌంటర్ పై పలు అనుమానాలు ఉన్నాయని ఎన్కౌంటర్ పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి నారాయణరావు లు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో మళ్ళీ ఎన్కౌంటర్ తెలంగాణగా మార్చేసిందని వారు తీవ్రంగా ప్రభుత్వాన్ని వ్యతిరేకించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేంద్ర హోమ్ మినిస్టర్ ని కలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని కోరడం ఆపరేషన్ కగారును తెలంగాణలో అమలుపరిచే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నహాలు చేస్తున్నట్లు అర్థం అవుతది అంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. అడవిలో పోలీస్ శోధన పేరుతో నిత్యం నిర్బంధాలను అమలు పరుస్తూ ఎన్కౌంటర్ ల పేరు తో కాల్చి చంపడాని పౌర హక్కుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని వారు అన్నారు. అలాగే ఎన్కౌంటర్లో పాల్గొన్న పోలీసులపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. హైదరాబాద్ లో పౌర హక్కుల సంఘం నేతలు మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు.

# సంపాదకీయం

## భూస్వామ్యమా... పెట్టుబడిదారి విధానమా

భారతదేశ వ్యాపితంగా ఫ్యూడలిజం, అర్ధ ఫ్యూడలిజం, భూస్వామ్య దోపిడీ మటుమాయం పోయిందని, ఉన్నది దేశంలో పెట్టుబడిదారి విధానం మాత్ర మేనని, రాజకీయంగా నమ్మేవారు ఉన్నారు. అదేసమయంలో అర్ధవలస, సామ్రాజ్యవాద దోపిడీ లేదు, లేని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మంటూ హెద్దేవ చేస్తున్నవారున్నారు. ఈదేశంలో ప్రస్తుత విప్లవదశ సోషలిస్టు విప్లవదశ మాత్రమేనని సిద్ధాంతీకరిస్తు న్న కమ్యూనిస్టు మేదావులు (1947 ) దశాబ్దాలకాలంగా వుంటూ వస్తున్నా రు. అందుకు సంభందించిన వారి సిద్ధాంతాలు రాజకీయాలు వారికి ఉన్నాయి. అయితే దేశంలోని వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉండడం తో, వారి సిద్ధాంతాలు సరైనవిగా ధ్రువ పరచడంలేదన్నది మా అభిప్రాయం. అభివృద్ధి చెందిన యూరప్ పెట్టుబడిదారి దోపిడీవర్గ సమాజానికి వర్తించే మార్క్సిస్టు మౌలిక సూత్రాలను, ఎత్తు గడలను తీసుకు వచ్చి అర్ధవలస, అర్ధ ఫ్యూడల్ భూస్వామ్య వెనుకబడినసమాజాలకు వర్తింప చేయాలనుకో వడం అభివృద్ధి చెందిన మార్క్సిస్టు - లెనినిస్ట్ వ్యతిరేక సిద్ధాంతం. భారత దేశంలో అస్తిత్వ, కుల ఉద్యమాలు, సోషలిస్టు విప్లవ నినాదాలు తక్షణం వర్గపోరాట కర్తవ్యాలను నుండి ప్రజల ను దారిమళ్లించి, సామాజిక విప్లవాన్ని మరో వంద సం : రాలపాటు వాయిదా వేసే సామ్రాజ్యవాద అనుకూల పాలక వర్గాల కుట్ర సిద్ధాంతాలలో భాగమే. అందుకు భిన్నంగా ఎంగెల్స్ ప్రతిపాదిం చిన " శాస్త్రీయ సోషలిజం " నిర్మాణ సూత్రాలు ఉన్నాయి. అభివృద్ధి చెంద న పెట్టుబడిదారి దేశాల్లో పెట్టుబడి దారి బూర్జువా వర్గాన్ని కార్మిక వర్గం బలప్రయోగం ద్వారా కూలద్రోసి, కార్మి కవర్గ రాజ్యం, నాయకత్వంలో తమ, తమదేశాల నిర్దిష్ట పరిస్థితులకు అను గుణ్యంగా చేపట్టేనిర్మాణ రూపవేసోషల లిస్టు విప్లవం. " శాస్త్రీయసోషలిజం " అర్ధవలస, అర్ధ ఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ గలమన సమాజాన్ని కూల ద్రోయడానికి కార్మికవర్గ నాయక త్వంలో, ప్రధానంగా రైతాంగంపాల్గొనే బూర్జువా స్వభావం గల " జనతా ప్రజా తంత్ర విప్లవాన్ని " మొదటగా పరిపూర్తి చేయాలి. కార్మికవర్గ రాజ్యాధికారం స్థాపించిన తరువాత వారి నాయక త్వంలో సోషలిస్టు నిర్మాణం జరగాలి. శాస్త్రీయ సోషలిస్ట్ సమాజ నిర్మాణ క్రమం ఇది. ప్రపంచ విప్లవానుభవం ఇదే సూచిస్తున్నది. అభివృద్ధి చెందిన యూరప్ పెట్టుబడిదారి సమాజాల్లోని కార్మికవర్గం స్వతంత్రమైనది. అర్ధవలస, అర్ధఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవ స్థగల మన సమాజంలోని కార్మికవర్గం " వేతన బానిసత్వం " లో మ్రగ్గి పోతు న్నది. ప్రస్తుతం మనదేశంలో సోషలిస్టు విప్లవ నినాదం ఆచరణకు, భౌతిక పరి స్థితులకు అన్వహింప వీలుకాని, అసం బంద్ధమైన సిద్ధాంతవాదనలు మాత్రమే నని చెప్పక తప్పదు. అర్ధవలస, అర్ధఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ దేశంలో ఏక్కడ వుంది? దీని యొక్క శాస్త్రీయ నిర్వచనం ఏమి టి? ఈదేశంలోని కొందరు మధ్య తరగ తి మేధావి వర్గంలోనూ, మార్క్సిస్టు - లెనినిస్ట్ సిద్ధాంతకర్తల్లోనూ తరుచూ వస్తున్న ప్రశ్న. గమనించాల్సిన అంశం ఏమంటే ! దేశంలో సంస్థానాలు, జమిం దారీ విధానాలు రద్దు చేయబడినాయి. అయితే ! అది ఫ్యూడల్ సంభదాల సారాంశాన్ని రద్దుచేయడం ఎంత మాత్రంకాదు. భూస్వాములు చేతుల్లో భూముల కేంద్రీకరణ ఫ్యూడల్ సంబంధాలలో ప్రధాన రూపం. వ్యవస్థగత రూపమైన కులవ్యవస్థ, కౌలుదారి,వడ్డీవ్యాపారం, మొదలైన ఇతర రూపాలన్ని ప్రధాన వస్తుగత అంశమైన భూమితో ముడిపడిఉన్న అంశాలు. " అర్ధభూస్వామ్యం అంటే, సగం పెట్టి బడిదారి విధానం, మిగిలిన సగం భూస్వామ్య విధానం కాదు. ఫ్యూడల్ వర్గ పాలనలో, ఫ్యూడల్ వ్యవస్థ పరిధి లో ఫ్యూడల్ ఉత్పత్తి సంభందాల ప్రాబల్యం క్రింద పుట్టిపెరిగి అభివృద్ధి చెందుతున్న పరివర్తన దశలోని సమా జాన్నే అర్ధఫ్యూడల్ సమాజమంటాం " ల ఇదివర్ణనకాదు. సైద్ధాంతిక మార్క్సిజం- లెనినిజం, మావో ఆలోచనావిధానం ( కా, డి.వి ) భూస్వాములు అంటే ఎవ్వరు? నిర్దిష్ట నిర్వచనం, రూపం ఏమిటి? పైన పేర్కొ న్నట్లుగా గతంలో లక్షల్లో, వేల ఎకరాల కలిగిన భూస్వావర్గం లేదు. వారంతా పట్టణాల్లో ఫ్యూడల్ పారిశ్రామిక వర్గం గా రూపాంతరం చెందినారు. అయిన ప్పటికీ దేశంలో అర్ధ ఫ్యూడల్ భూస్వా మ్యవర్గం మిగిలేవుంది. వివిధ పాలక పార్టీలలో ప్రధాన నిర్ణయాకపాత్ర ఈ వర్గానిదే " గ్రామీణ ప్రాంతాల్లో తగినంత భూమి కలిగి తానూ, తన కుటుంబం వ్యవసా య ఉత్పత్తి సంభంధమైన కార్యకలా పాల్లో వారి శారీరకశ్రమ పూజ్యం.వారు ఏ విధమైన శారీరక శ్రమల్లో పాల్గొన కుండా పరాన్నజీవులుగా మాత్రమే వుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో దోపిడి వర్గ పార్లమెంటరీ, ప్రాంతీయ పార్టీలకు, పునాది వర్గంగా వీరే వుంటారు. " పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లాపరిషత్, మండల, గ్రామ స్థాయి ఎన్నికల్లో వీరు, లేకవీరి ప్రతినిధులు అభ్యర్థులుగా వుంటారు. సంక్షేమం పేరుతో ప్రభుత్వం ప్రకటించే అనేక పథకాలను సింహభా గం వీరేకొట్టేస్తారు. తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి భూకబ్జా లు, పట్టణాల్లో రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ కంపెనీలు స్థాపించి, పైరవీలతో కోట్లు, లక్షల స్థాయిలో అక్రమంగా డబ్బులు సంపాదిస్తుంటారు. అభివృద్ధి నిరోధక ఫ్యూడల్ సాంస్కృతిక, సాంప్రదాయా లకు ప్రతినిధులుగా, పోషకులుగాను వుండే ఈ వర్గమే " భూస్వామ్య వర్గం "పెట్టుబడి దారి విధానం అంటే, వేతన కూలీల ద్వారా సరుకులను మార్కెట్ అమ్మకం కొరకు ఉత్పత్తిచేసే విధానం.కార్పొరేట్, కాంట్రాక్టు వ్యవసాయం అమల్లో వుండే పారిశ్రామిక పెట్టుబడి దారి దేశాల్లో మాత్రమే ఈ పద్ధతులు అమల్లో వుంటాయి. మన దేశంలో మెజారిటీ పేద, సన్నకారు, మధ్య తరగతి, రైతాంగం తమకున్న చిన్న కమతాలలో పొట్టకు, బట్టకు సరిపో యే పంట ఉత్పత్తి మాత్రమే జరుగు తుంది. స్థానిక మార్కెట్ కమీషన్ ఏజెంట్లు, పురుగు మందుల వ్యాపారు లతో తమ ఆర్థికలావా దేవీలు కొనసా గిస్తారు. ఈ కార్యకలాపాలన్ని అర్ధ ఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ యొక్క ఉత్పత్తి సంభందాల ఫలితమే. భారతరత్న వ్యవసాయ కమీషన్, శాస్త్రవేత్త స్వామినాథన్ 2006 రిపోర్ట్ ప్రకారం భూమీద ఆధారపడే వారి సంఖ్య 58% శాతంగా వుంటే, 2022, 23 నాటికీ ఆ సంఖ్య 47 శాతం పడిపోయింది. ఈ 11 శాతంమంది స్వంత భూములను కోల్పోయి వ్యవసాయ, పట్టణ కూలీలుగా మారిపోయినారు. పట్టణ కూలీలుగా మారిన భూమి లేనిల గామీణ పేదలు పట్టణాల్లో శ్రమదోపిడి దుర్భర జీవితం గడుపుతున్నారు. వీరి ఈ దుస్థితికి కారణం మన దేశంలో పటిష్టంగా కొనసాగుతన్న అర్ధఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ యొక్క దుష్ఫలి తాలే కారణం. గ్రామీణప్రాంతాల్లో వ్యవ సాయక విప్లవం అభివృద్ధిచెంది దున్నే వానికి భూపంపకం ద్వారా లభిస్తూ వుంటే వీరంతా తిరిగిగ్రామాలబాట పడతారు. 2018 జాతీయ సర్వే శాంపిల్ రిపోర్ట్ ప్రకారం గ్రామీణ కుటుంబాల్లో 54.4 శాతం మందికి సెంటు భూమి లేదు. వీరంతా వ్యవసాయమే తెలిసిన కౌలు రైతులు, గ్రామీణపేదలు. కౌలు రైతులు వ్యవసాయ పెట్టుబడులకు వడ్డీవ్యాపా రుల దగ్గర వెలకు, వేలు అప్పులు చేసి పంటనష్టంతో అవితీర్చలేక దేశవ్యాప్తం గా లక్షలాది మంది ఆత్మహత్యలకు పాలు పడుతున్నారు. మనిషి బ్రతెకే స్వేచ్ఛను హరిస్తున్న ఈ దారుణ పరిస్థి తులకు కారణం మనదేశంలో పాలక వర్గాలు చెక్కుచెదర కుండా కొనసాగి స్తున్న అర్ధ వలస, అర్ధఫ్యూడల్ భూ - స్వామ్య దోపిడీవర్గ పాలనవిధానాలే కారణంగా ఉన్నాయని స్పష్టమౌతుంది. జాతీయ సర్వే శాంపిల్ రిపోర్ట్ ప్రకారం 54 శాతం మంది వ్యవసాయ రంగం మీద అదారపడినారు. సోషలిస్టు సిద్ధాంత కర్తలు 54 శాతం మందినీ సామాజిక విప్లవంలో భాగస్వాముల ను చేయరా ? భూములు లేని గ్రామీణ పేదలను సోషలిస్టు విప్లవంలో ఏవిధం గా సమీకరిస్తారు ? వారిని ఆకట్టుకునే నినాదాలు ఏమిటి ? 54 శాతం మంది గ్రామీణ ప్రాంత శ్రామికవర్గం పాల్గొన కుండా ఏవిప్లవం విజయవంతం కాదు.

- గోలి కృష్ణ 9441 796451

# రేవంత్ మార్కు పాలనలో పురోగమిస్తున్న విద్యారంగం

## సంక్షోభం నుండి సంస్కరణల వైపు తెలంగాణ విద్యారంగం



విద్య ఉపాధి హక్కుల కోసం, కోల్పోతున్న నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడితేచ్చ కున్న ప్రత్యేక తెలంగాణలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పరిపాలనలో విద్యారంగం నిధులు లేక కుదేలు అయింది కేవలం కెసిఆర్ ప్రభుత్వ అట్టహాసాలకు ఆడంబరాలకు విద్యాభివృద్ధి జీవోలలో కాగితాలపై అక్షరాలుగా బడింది కార్పొరేటర్ స్థాయి విద్య పేద మధ్య తరగతి కుటుంబాలకు అందని ద్రాక్ష లాగా మిగిలిన సందర్భంలో లక్షలాదిమంది విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల విద్యా పరిరక్షణ ఆశయాలతో, వారి ఆకాంక్షలను నిలబెట్టడానికి విద్య ఉపాధి అవకాశాలు గగనమవుతున్న సందర్భంలో కత్తుల వంతెన మీద ముందుకు కదులుతూ దొర దురహంకారాన్ని చెల్లు చీటి రాస్తూ అశేష తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ప్రజా తీర్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచి సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తున్న సందర్భంగా మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే -మహాత్మ జ్యోతిబాపూలే మాటలను శిరసా వహిస్తూ మనిషిని మనిషిగా సంస్కరించుకోవడానికి గుణాత్మకమైన, పరిణామాత్మకమైన, ఆచరణాత్మకైన మార్పు కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని నమ్మి సామాన్యుడికి అందకుండా వినిలాకాశంలో వ్యవహరిస్తున్న కార్పోరేట్ ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి అందరికీ అందుబాటులో విద్య కోసం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న ఆస్తుల కంటే అప్పులే ఎక్కువగ ఉన్న దృఢ సంకల్పాన్ని కూడగట్టుకుని ముందుకు వెళుతున్న రేవంత్ సర్కార్ విద్య రంగంలో నూతన అధ్యాయానికి తెరతీస్తూ విద్యారంగానికి జీవం పోస్తున్న విషయాన్ని మనందరం గమనిస్తూనే ఉన్నాం రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోయినా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎక్కడ అవినీతి మరకలు లేకుండా అక్రమాలకు తావు లేకుండా విద్యా సంవత్సరం పూర్తి అయ్యేవరకు అన్ని రకాల పరీక్షలను సజావుగా సకాలంలో నడిపి ఎటువంటి లీకులు లేకుండా ఫలితాలు విడుదల చేసి ప్రజా ప్రభుత్వంలో విద్యారంగానికి సంపూర్ణ న్యాయం చేశారు

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు వాటి నిర్వహణకు సిబ్బంది లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలలు అంధకారంలో ఉండడం చూసి అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించి ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలను చీకటి నుండి వెలుగులోకి తీసుకువచ్చి, అరకొరగా ఉన్న భవనాల స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా, మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేసి అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటి నిర్వహణకు స్కావెంజర్లను ఇచ్చి విద్యార్థి విద్యార్థినీలకు ఉపాధ్యాయులకు దైహిక బాధలను తీర్చి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠశాల వాతావరణ విద్యా బోధనకు అనుకూలంగా మార్చి మరింత ఉత్సాహవంతంగా విద్య నేర్చుకోవడానికి మార్గం సుగుమం చేసి క్రమం తప్పకుండా విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (%=దీూఖ%) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పోషకాహార లోపం, రక్తహీనత, గ్రహణ మొర్రి, అనేక దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న బాలబాలికలను గుర్తించి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా వారికి అందిస్తూ వారి జీవన ప్రమాణాలను పెంపొందిస్తున్న పరిస్థితులను, సంక్షేమ హాస్టల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో విస్తృతంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని తీసుకొని 30 ఆరోగ్య సూత్రాలను క్రమం తప్పకుండా ఉదయం ప్రార్థనా సమయంలో వారికి బోధిస్తూ వారిలో గుణాత్మకమైన మార్పును, ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి, వ్యక్తిగత సురక్ష ను పెంచే విధంగా తీసుకువచ్చిన విధానం పలువురు మేధావులు అభినందిస్తున్న సంగతి మనకు తెలిసిందే

### విద్యారంగం రూపురేఖల్ని మార్చిన బడ్జెట్

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో విద్యారంగ సంస్కరణల కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో గత ప్రభుత్వాలు లాగా అంకెల గారడే లేకుండా విద్యారంగ మూలాలను గమనిస్తూ, కొఠారి కమిషన్ తో పాటు అనేక విద్యావేత్తల ప్రజా సంఘాల నాయకుల సూచనలతో విద్యావ్యవస్థ అభివృద్ధి కోసం 21,389 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ గురుకుల విద్యాలయాల నిర్మాణాల కోసం 1250 కోట్లు, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాల నిర్మాణం కోసం 1546 కోట్లు, పబ్లిక్ స్కూల్ లలో కనీస మౌలిక వసతులు కల్పన కోసం 506 కోట్లు, యూనివర్సిటీలలో సౌకర్యాల మెరుగుపరచడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో 500 కోట్లు కేటాయించి, 9 సంవత్సరాలలో పెరుగుదల లేకుండా నాణ్యమైన ఆహారానికి దూరమైన సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు 75% మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి సంక్షేమ హాస్టల్ లో పరిస్థితులు మార్చి గత ప్రభుత్వాని కంటే పారదర్శకంగా పాలన అమలు చేస్తున్న సంగతి మనం చూస్తున్నాం.

గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా అనేక గందరగోళాలు సృష్టించి పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను పూర్తి పారదర్శకంగా చేపట్టి విద్యార్థులకు విద్యా సంవత్సరానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పింది, ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే, ఆరు నెలల లోపల ఉపాధ్యాయ అర్హత పరీక్ష, డీఎస్సీ నిర్వహించి జాబ్ క్యాలెండర్ను అమలు చేసి 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి రేషనలై జేషన్ లేకుండా, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి సీతక్క చొరవతో అడవిలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుచేసి పాఠశాల విద్యా వ్యవస్థను కాపాడి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుతామన్న భరోసా నింపింది ఇది రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనంగా నిలిచింది జాబ్ క్యాలెండర్ లో భాగంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ ఖాళీలతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి మళ్లీ పరీక్షకు షెడ్యూలు ఇచ్చి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల విద్యా వ్యవస్థను కార్పొరేట్ ప్రైవేటుకు దీటుగా నిర్వహిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని మరొక్కసారి గుర్తు చేసుకుందాం

### విద్యా కమిషన్ ఏర్పాటు

పదేళ్ల కెసిఆర్ పాలనలో అస్తవ్యస్తమైన తెలంగాణ విద్యా వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చే విధంగా విద్యారంగాన్ని పారదర్శకంగా ఉంచడానికి, సాధికారత దిశగా ముందుకు తీసుకువెళ్లడానికి పల్లెల్లో అక్షర జ్ఞానాన్ని ఉన్నత శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక రంగాలతో ముడివేసి విద్య ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు పెంచడానికి, శాస్త్ర సాంకేతికను వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగంతో ముడివేసి నిష్ణాతులైన విద్యార్థులను తయారు చేయడానికి, దేశీయా అవసరాలకు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, మరో ముగ్గురు విద్యావేత్తల తో కలిపి ఎన్నికల హామీ ప్రకారం విద్యా కమిషన్ ఏర్పాటు చేసి చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకున్నది

అంతేకాకుండా దేశంలో పెరిగిపోతున్న మత, కుల, సామాజిక అంతరాలను తగ్గించడానికి మతసామరస్యత, సోదర భావం, సౌభ్రాతృత్వం అన్నింటికంటే ముఖ్యంగా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి విద్యా నైపుణ్యాలు పెంచే విధంగా సామాజిక ఏకీకరణ చేస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలు ప్రతి నియోజకవర్గానికి ఒకటి దాదాపు 25వేల మందికి సరిపడా మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ విధానాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన విషయమే

అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ, ఆ మెడికల్ కాలేజ్ కి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను, పారామెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తూ ఆరోగ్య తెలంగాణ వైపు తెలంగాణను తీసుకు వెళ్తున్న సందర్భమే కాకుండా ఉన్నత చదువులు పూర్తి చేసి ప్రభుత్వ ప్రైవేటు స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి నిరుద్యోగులలో శాస్త్ర సాంకేతిక సామర్థ్యాలను నైపుణ్యాలను పెంచడానికి, ఉత్తమ శిక్షణను అందించి నిష్ణాతులైన అనుభవజ్ఞులైన ఉద్యోగులను తయారుచేయడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్య ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సబాబుగా జరగాలని, స్కిల్ యూనివర్సిటీ ద్వారా శిక్షణ పొంది బయటకు వచ్చినవారు బంగారు తెలంగాణ నిర్మాణానికి పూనుకోవడం ఇది ఉన్నత విద్యాశాఖ లక్ష్యాలను చేరుకోవడమే అవుతుంది


రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం ఆలోచనలతో విద్యాశాఖలో సమూలమైన గుణాత్మక, పరిణామాత్మక, మార్పును ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఆచరణాత్మక అభివృద్ధిని తీసుకువచ్చి తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న ఈ ప్రజా ప్రభుత్వం విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, విద్యా పరిరక్షణకు నడుంగట్టిన సంఘాల ఆలోచనలతో ముందుకు వెళ్లి మానవ అవసరాలు తీర్చే విధంగా, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేసే విధంగా ప్రజా ప్రభుత్వానికి సూచనలు చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి సర్కారు ప్రజా పాలన దశాబ్ద కాలం పాటు ఉండి తెలంగాణ ముఖ చిత్రాన్ని దేశానికే తలమానికంగా నిలిచే విధంగా విద్యారంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని ప్రజా ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజా పాలన విజయోత్సవాలు విజయవంతమై ప్రగతి పతం... సకల జన హితం.. మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆశిద్దాం..

వ్యాసకర్త
- పసుల చంటి
అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి,
విద్యా పరిరక్షణ కమిటీ ఆదిలాబాద్ జిల్లా మాజీ కో కన్వీనర్

## "ప్రక్రియ కంటే కవిత్వగుణం ముఖ్యం!"

కవిగా, రచయితగా, విమర్శకునిగా, పరిశోధక సేవకునిగా, రాజమండ్రి గౌతమీ గ్రంథాలయం గ్రంథభాండారిగా, ఆత్మీయ స్నేహపరిమళాల్ని పంచిన గంధహృదయునిగా వైవిధ్య పాత్రల సమ్మేళనంతో సన్నిధానం నరసింహాశర్మ గారి జీవనప్రస్థానం సాగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా కుమారదేవంలో 1945 డిసెంబర్ 7న ఆయన జన్మించారు. గౌతమీ గ్రంథాలయంలో నాలుగు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. లెక్కకుమిక్కిలి పరిశోధకులకు గ్రంథాలయ సేవలు అందించారు. 'అతడె గౌతమి, గౌతమి అతడు' అని అద్దేపల్లి రామ్మోహనరావు గారు ప్రస్తుతించేంతగా ఆయన ఆ లైబ్రరీతో మమేకమయ్యారు. సన్నిధానం 'ప్రాణహిత', 'బ్రౌను ఉదాహరణం' కావ్యాల కర్త. 'పాతూరి నాగభూషణం జీవిత చరిత్ర', మధునాపంతుల సత్య నారాయణ శాస్త్రిపై 'మధుస్మృతి', కేంద్ర సాహిత్య అకాడమీ భార తీయ సాహిత్య నిర్మాతలు పరంపరలో 'నేదునూరి గంగాధరం' మోనోగ్రాఫ్ రాశారు. 'ప్రమేయ ఝరి' ఆయన సాహిత్య వ్యాస సంపుటి. ఆరుద్ర, చలసాని ప్రసాద్ తనకి రాసిన లేఖల్ని పుస్తకాలుగా ప్రచురించారు. తెలుగు భాషలో అచ్చు అయిన మొదటి గ్రంథం 'నూరు జ్ఞానవచనాలు' (1747) పునర్ముద్రిం చారు. 'కాశ్మీర్ కీ లోక్ కథాయే', 'పంజాబ్ కీ లోక్ కథాయే', 'నల దమయంతి' హిందీ గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. వాడ్రేవు చినవీరభద్రుడు గారు ఒకచోట రాసినట్టుగా ఆయన 'ఎందరో మహాకవుల పద్యాలకు పల్లకిగా జీవిస్తున్న మనిషి.' పండిత శ్రేణికి ఆధునిక కవులకి వారధి వంటి సన్నిధానం ఈ ఏడాది డిసెంబర్ ఏడున ఎనభయ్యో సంవత్సరంలో అడుగిడ నున్నారు. ఆ సందర్భంగా ఆయనతో సంభాషణ.

## సాహిత్యంతో మీకు ఏ వయస్సులో స్నేహం కుదిరింది? అది ఎలా వర్ధిల్లుతోంది?



నా 17వ ఏట అంటే 1962లో దేశభక్తి కవిత్వంగా కొన్ని కంద పద్యాల్ని రాశాను. కేవల పద్యనిర్మాణ సౌందర్యం నుండి నూతన భావభవనంలో ప్రవేశించడానికి కొంత కాలం పట్టింది. పద్యాలు కాక పద్య కవిత్వాలు రాయాలని తెలిసింది. క్రమంగా ఓ వైపు పత్రికల్లో వ్యాసాలు, మరో వైపు పుస్తక రచన సాగాయి. తొలి నాళ్ళలో శ్రీశ్రీ, సి.నా.రె ప్రభావం పడింది. నేదునూరి గంగాధరం, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, మల్లంపల్లి శరభయ్య ప్రోత్స హించారు. కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ, జయధీర్ తిరుమలరావు, సతీష్ చందర్ల స్నేహ పరిమళాలు ఆఘ్రాణించాను. పరిశోధక వ్యాసాలు రాయడంతోపాటు పరిశోధక సమాచార సేవలు చేయడం, గౌతమీ జ్ఞాన ప్రవాహవేగంలో నిత్యం పునీత మయ్యాను. విభిన్న సాహిత్యాభిప్రాయాలు, భావవైవిధ్యాలూ ఉన్నప్పటికీ ఒక సహజీవన వాతావరణం కొనసాగడం గొప్ప స్థాయి గల అంశం. వైయక్తిక శత్రుత్వం లేకుండా భాషా సాహి త్యాల భావతీవ్రతలు, చర్చలూ ఉండడం రాజమండ్రి ప్రత్యేకత. సాహిత్య విషయాల గురించి సీరియస్‌గా పట్టించుకుని కోర్టులకి వెళ్ళడం మామూలు సంగతి కాదు. సాహిత్య ఆలోచనా వైవిధ్యాలు మానవ విరోధాలు కాకపోవడం ఎంతో ఆహ్వానించదగ్గ విషయం!

# అమరవీరుడు పోలీస్ కిష్టన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



సిద్దిపేట,సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టన్న వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం పోలీస్ కిష్టన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన పోలీస్ కిష్టన్న కలలు కన్న ఆశయం నెరవేరిందని కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేస్తుందని అన్నారు అనంతరం గజ్వేల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ , నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుడు పోలీస్ క్రిష్టన్నకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీస్ కిష్టన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి ఆత్మబలిదానంతో తెలంగాణ సహకారమైందని, ముదిరాజ్ సంఘం పక్షాన వారికి ఘన నివాళి అర్పించి వారి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎలక్షన్ రెడ్డి మడుపు భూమిరెడ్డి, గాడిపల్లి భాస్కర్, సర్దార్ ఖాన్,నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు కొట్టాల శ్రీ ను ,చింతశ్రీను ,గుంటుకురాజు, మామిండ్ల నాగు, ఇండ్ల కనకయ్య ,ఫిషరీస్ డైరెక్టర్ సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు సింహ గర్జనకు తరలిన మాల మహానాడు శ్రేణులు



సిద్ధిపేట, తెలంగాణ సేన : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం నుండి మాల మహానాడు శ్రేణులు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాల సింహ గర్జనకు గజ్వేల్ నుండి భారీగా తరలి వెళ్లారు, గజ్వేల్ నడి బొడ్డున ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి బయలు దేరడం జరిగింది ఈ కార్యక్రమనికి నేతృత్వం వహిస్తున్న మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ మాలలు తెలంగాణ రాష్ట్రము లో అత్యధికంగా ఉన్నారు, మాల ల చరిత్ర ఎవరు చేరిపివేయలేరు అని మాల ల మీద చేస్తున్న విషప్రచారం మానుకోవాలి అని ఎన్నో ఉద్యమాలకు మాలలు నేతృత్వం వహించారు సమాజ హితం కోరే వ్యక్తులు వారు అని అన్నారు తెలంగాణ ఉద్యమం సమయములో కూడా మాల లు ముందు ఉండి ఉద్యమం చేశారు అని గుర్తు చేశారు ,దేశాన్ని పెత్తందార్లు పరిపాలించాలని, ఆనాటి నుండి విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తున్నారు నేడు అదే జరిగింది అని వర్గీకరణ పేరుతో అగ్రవర్ణాలు రాజకీయ పబ్బము గడుపుతున్నారు, నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే ఈ రాజకీయ పార్టీలు అమలు చేస్తున్నవి తప్ప ఎ ఒక్క అగ్ర పార్టి నాయకులు రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేయలేదు వారికి మాల మాదిగలు కలిసి ఉంటే వారి రాజకీయ భవిష్యత్తు శూన్యము అని తెలిసి వర్గీకరణ ద్వారా మాల మాదిగలను వీడియో కొడుతున్నారు, మాలలకు జరుగుతున్న ఆర్థిక , సామాజికంగా , రాజకీయ అన్యాయాలకు ఎదిరించడానికి ఈ మాలల బహిరంగ సభ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి, బండారు దేవేందర్, నాయకులు మన్నె కృపానందం, గంట సత్యనారాయణ, కుక్కల శ్రీనివాస్, ఎడ్ల భూమయ్య , మంగోల్ అనిల్, నిరుడు ప్రవీణ్, సత్యనారాయణ, మన్నే అరుణ్ కుమార్, శేఖర్ ,మలేష , చిప్పల యాదగిరి, తుమ్మ యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య రోజున దానం చేస్తే పుణ్యం ౹ కొమరవెల్లి సుధాకర్



సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సీనియర్ కొమరవెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య రోజున నిరుపేదలకు ఏ వస్తువు దానం చేసిన పుణ్యం లభిస్తుందని కార్తీక మాసం చివరి రోజు అమావాస్య సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ప్రతి అమావాశ్య రోజున క్రమం తప్పకుండా అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న గజ్వేల్ ఆర్యవైశ్యులు అభినందనీయులు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ,శ్రీహరి, అయిత సత్యనారాయణ,రావికంటి చంద్ర శేఖర్, దొంతుల సత్యనారాయణ,భద్రయ్య, రుక్మయ్య,కైలాస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కదం తొక్కిన మాల మల్ల యోధులు

- సింహగర్జనకు హైదరాబాద్ తరలిన మాలలు
- పాతసారా ను కొత్త సీసాలో పోసినట్లుంది ప్రధాని మోడీ వర్గీకరణ అంశం
-వర్గీకరణ కాలం చెల్లిన అంశం, ఒక వర్గం ఓట్ల కోసం బిజేపి కుట్ర
- పార్లమెంటుకు మాత్రమే ఆర్టికల్ 341 ను మార్చే అధికారం

**గంపల శివ కుమార్ తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర ఉప అధ్యక్షులు**

ములుగు జిల్లా ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ఏటూరు నాగారం మండల%శీ% నుండి నేడు హైదారాబాద్ లోని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో మాలల సింహగర్జన కార్యక్రమానికి ఆదివారం మండలంలోని మాలలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు .ములుగు ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ గంపల శివ కుమార్ మాట్లాడుతూ గత 30 ఏండ్లు గా మంద కృష్ణ మాదిగ లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తూ మాల పై విషం కక్కుతు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం అన్న అన్నదమ్ముల కలిసి ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ. దళితులను విడదీసి పాలిస్తున్నారు అన్నారు. పాత సీసాలో కొత్త సారా పోసినట్లు ఉంది మొద్ది వర్గీకరణ అంశం. వర్గీకరణ కాలం చెల్లిన అంశం .బిజెపి ఒక వర్గం ఓట్ల కోసం కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటుకు మాత్రమే 341 మార్చే అధికారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నమ కరం చ%శీ%దు గాంధీ . మాల ఉద్యోగుల సంఘం నాయకులు గంపల నరసయ్య. కాళ్ళ రామకృష్ణ. మాదరి రాంబాబు మదరి చ%శీ%ద్రమొగిలి. గోసుకుల రాంబాబు. రవి. పేయాల రాకేష్. కుక్కల రాములు. మదరి రమేష్. హరి బాబూ. ఎలుగు నరేష్. గొకర్రీ రవికుమార్. గొట్టే శ్రీను. కోటేశ్వరరావు. భాస్కర్. మదరి రాంబాబు.. బొడ శంకర్. ఉప్పెదర్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లా కొత్తగూడంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం

**రూ. 13.5 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు**




మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్ : తెలంగాణరాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణఅభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కృషితో నెరవేరడంతో ఉమ్మడి మండల ప్రజలు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు మంత్రి సీతక్క గారికి మండల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు కోరారు మండలాలలోని జిల్లా నాయకులు , మండల సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు , నాయకులు , మాజీ సర్పంచులు , సహకార సంఘం చైర్మన్, మాజీ చైర్మన్లు , సింగిల్ విండో డైరెక్టర్లు , యువజన నాయకులు , గ్రామ కమిటీ అధ్యక్షులు , నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , సీనియర్ నాయకులు , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# దొడ్డు ధాన్యం కు కూడా 500 బోనస్ చెల్లించాలి

**మండల కేంద్రంలోని ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )**

కొత్తగూడ తెలంగాణ సేన న్యూస్: సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ వారు మాట్లాడుతూ. జిసిసి ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం చెప్పిన లెక్కల కంటే అదనంగా 250 గ్రాములు ఎక్కువ కాంట పెట్టడాన్ని వెంటనే ఆపాలి కొనుగోలు కేంద్రాలవద్ద పెట్టిన బ్యానర్లపై ఎన్ని కేజీలు కాంట వెయ్యాలి అనేది నిర్దిష్టంగా రాయాలి కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలి ధాన్యం ఆరబెట్టడానికి ధాన్యం పోసుకోవడానికి సరిపడ స్థలం లను ఎంచుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి కాంటాలు అయిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలి, లారీలను అందుబాటులో ఉంచాలి, సన్నధాన్యానికే కాకుండా దొడ్డు రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలి ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి బోనస్ డబ్బులు చెల్లించాలి.

## కార్పొరేటర్ రాసూరు సునీత ఆధ్వర్యంలో మాలగర్జనకు బైక్ ర్యాలీ



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ : పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న మాల సింహగర్జనకు ఉప్పల్ సికింద్రాబాద్ నియోజకవర్గం మాల లు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తో మాల సింహగర్జనకు బయలుదేరారు. బైక్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా మెట్టుగూడ కార్పొరేటర్ సునీత హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు ఏకతాటి పైన ఉన్నారని ఈ మాల సింహగర్జన తెలియజేస్తుందన్నారు. మాలల సింహగర్జనకు లక్షల మంది హాజరు కాబోతున్నారు సభ విజయవంతంగా చేస్తామని ధీమా వ్యక్తం పరిచారు.

# 18వ అన్న ప్రసాద వితరణ మహోత్సవం



నర్సంపేట, తెలంగాణ సేన న్యూస్ : నర్సంపేట లో ఆదివారం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా చేతుల మీదుగా అన్నదాన ప్రసాద వితరణ దాతలు తుమ్మ రజిత రమేష్ దంపతుల కుమారుడు సాయికిరణ్ జన్మదిన సందర్భంగా అమావాస్య శ్రీ భద్రకాళి అన్నపూర్ణ అన్న ప్రసాద వితరణ సమితి, ముదుగుల భవ్య నరేష్ దర్శన్ సాయి జన్మదినం, శేషగిరిరావు శేషాందమ్మ సాయి రెడ్డి పల్లి నివాసతులు బ్రాహ్మణపల్లి సునీత సుమన్ వివాహ దినోత్సవ సందర్భంగా, మంచినీళ్ళ సరోజన సోమయ్య దంపతుల కుమారుడు భార్గవ కృష్ణ జన్మదిన సందర్భంగా మదనపల్లి రమాదేవి సత్యనారాయణ కొండపర్తి రమ్యకృష్ణ రవికుమార్, బైరబోయిన రాణి అయిరేష్ ఖానాపురం నివాసితులు గా నూతన వస్త్రాలు స్వీకరించి దేవాలయ వంటశాల బృందం లక్ష్మి గోపీ సుమన్ ల బృందం తయారుచేసిన నైవేద్యం శిరస్సుపై స్వీకరించి ఆలయ ఆవరణలో పదునెట్టాంబడి యందు స్వామి వారి విగ్రహానికి జ్యోతులు వెలిగిస్తూ ఆలయ అర్చకులు ఫ్రాన్స్, శివ, తివారి ల పూజ నిర్వహణలో దాతల నామ గోత్ర లతో పూజలు నిర్వహించగా 18 మెట్లపడి జ్యోతులు వెలిగిస్తూ నైవేద్యం స్వామివారికి ఆరగింపు చేయగా మంగళ హారతి అక్షింతల ప్రదక్షిణలో స్వామివారి కృపకు పాత్రులు అయి ఆశీర్వాదం తీసుకొని మాలధర స్వాములకు భక్తులకి స్వామివారి నైవేద్య అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. తదుపరి మాలదార స్వాములు ముద్దుల మాల చేతిలో ధరించి అన్నదాత సుఖీభవతో వారి కుటుంబ బంధుమిత్రులు వారి వ్యాపారాలు ఆర్థిక ఆరోగ్య సర్వేజనా సుఖినోభవంతు శరణ కీర్తణలతో భక్తులను ఆనంద పరవశింప చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ రేపు డిసెంబర్ 2 సోమవారం ఉదయం 10:30 కి పుష్పాభిషేకం దివ్య పడిపూజ దాతలు మాల సుజాత కనకయ్య దంపతుల కుమారులు రవి సరిత కుటుంబ బంధుమిత్రులను ఆశీర్వదిస్తూ సమయపాలనతో పడిపూజ విజయవంతం చేయాలని మాలధర స్వాములని భక్తులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ మరియు మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య దొడ్డ వేణు మల్యాల రాజు పాలకుర్తి శ్రీను వజినేపల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్న రామనాథం,ఆకుల ప్రభాకర్, శ్రీరాం కిరణ్, బండారుపల్లి చెంచారావు, భరత్, కపిల్ స్వామి గౌడ్ రావుల సతీష్ గిరగానిదుర్గేష్ గౌడ్ ఆలయ కమిటీ బృందం అర్చకులు గురుస్వాములు గుమస్తా దేశి రాము శ్రీధర్ మర్రి రాజు దాతల బంధుమిత్రులు ఇతర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రకారం మా హక్కులు మాకు కల్పించండి



కొత్తగూడ, తెలంగాణ సేన న్యూస్: ఏజెన్సీలో నివసిస్తున్న ఎస్టి ఆదివాసీవాళ్ళతో సామాన్యంగా నేతకానికులకు సమాన హక్కులు గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తూ కాయ గడ్డం తింటూ పోడు వ్యవసాయంపై జీవనాన్ని కొనసాగిస్తున్న నేతకానిలకు తమ హక్కులు కల్పించాలని అలాగే ఐటీడీ తరహా నేతకానిలకు నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి విద్య ఉద్యోగ ఆరోగ్య రక్షణ కల్పించాలని ఏళ్ల తరబడి పోడు వ్యవసాయం చేసుకుంటున్న నేతకానిలకు పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు కొత్తగూడలో జరుగుతున్న ప్రజా పాలన విజయోత్సవ సభలో వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జనగం నరేష్ జిల్లా నాయకులు రాజం సారంగం జనగాం జంగం భద్రయ్య రాజం సాంబయ్య, మండల బాధ్యులు చెన్నూరు మహేందర్ రామటింగ్ శ్రీధర్ జాడి ప్రవీణ్ చెన్నూరుయాకబాబు గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అనకొండ నిఖేష్ కుమార్ అరెస్ట్

హైదరాబాద్ : అక్రమాస్తుల కేసులో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేష్ కుమార్‌ను ఏసీబీ అరెస్టు చేసింది. అనంతరం నేటి ఉదయం జడ్జి ముందు హాజరుపరచగా, 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో అధికారులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆయన నివాసంతోపాటు అతడి బంధువులు, స్నేహితుల నివాసాలు, కార్యాలయాల్లో కలిపి మొత్తం 19 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఆస్తులకు సంబంధించిన పలు పత్రాల్ని స్వాధీనం చేసుకున్నారు.

# సంక్రాంతి తర్వాతే రైతు భరోసా



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్‌లో జరిగే శాసనసభ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి విధివిధానాలు ఖరారు చేసి సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లిస్తామన్నారు. ఈ విషయంలో మారీచుల మాటలను విశ్వసించరాదని రైతాంగానికి సూచించారు. ప్రజా ప్రభుత్వం %-% ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పాలమూరు జిల్లాలో జరిగిన రైతు పండుగ విజయవంతమైన నేపథ్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు , కొండా సురేఖ గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు పండుగలో ప్రత్యక్షంగా పాల్గొన్న రైతాంగం, రాష్ట్ర వ్యాప్తంగా 568 రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాది రైతులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఏమన్నారంటే... "సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా చెల్లించేది గ్యారెంటీ. ఈ విషయంలో ఎవరినీ నమ్మకండి. రైతు భరోసా విధివిధానాలను ఖరారు చేయడానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, మంత్రులు తుమ్మల గారు, పొంగులేటి గారి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాం. ఈ నెలలో జరిగే శాసనసభ సమావేశాల్లో విధివిధానాలపై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లిస్తామని హామీ ఇస్తున్నాం. రైతు భరోసా పథకం కొనసాగుతుంది. ప్రభుత్వ పరంగా వాస్తవాల ప్రాతిపదికన కొన్ని అంశాలు చర్చించుకుని ముందుకు వెళ్లడం ద్వారా రైతాంగానికి, మహిళలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఒక మంచి పాలన అందించడం సాధ్యమవుతుంది. రాష్ట్రం ఏర్పడే నాటికి 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో 69 వేల కోట్ల అప్పులు ఉండేవి. సరిగ్గా పదేళ్లు పూర్తి చేసుకున్న తర్వాత తెలంగాణకు 7 లక్షల కోట్ల అప్పు ఉంది. ఆ అప్పుపై అసలు, మిత్తి కలిపి ప్రతి నెలా 6,500 కోట్ల రూపాయలు చెల్లించే పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రభుత్వంపై ఇంత అప్పు ఉందన్న సంగతి ఆ పదేండ్లలో ఏ సందర్భంలో కూడా ఆర్థిక నిపుణులుగానీ, రాజకీయ విశ్లేషకులుగానీ ఆర్థిక మంత్రిగానీ ప్రజలకు వాస్తవాలు వెల్లడించలేదు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి తర్వాత వాస్తవ పరిస్థితులు ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో ఆస్తులు, అప్పులు, విద్యుత్, సాగునీటి రంగాలపై శ్వేతపత్రం విడుదల చేశాం. ఆ లెక్కల ప్రకారం 7 లక్షల కోట్ల అప్పులు తేలాయి. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా క్షీణించిందో ప్రజలు అర్థం చేసుకోవాలి. గత ప్రభుత్వం చెల్లించాల్సిన రైతు బంధు చెల్లించకుండా బకాయి పెడితే, అధికారం చేపట్టిన వెంటనే 7,625 కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం చెల్లించింది. నాలుగు విడతల్లో కలిపి మొత్తంగా 25,35,964 మంది రైతు కుటుంబాలకు 20,616.89 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ చేశాం. 1 విడత %-% 18-07-2024 నాటికి లక్ష రూపాయల లోపు ఉన్న 11,34,412 మంది రైతులకు 6034.96 కోట్ల రూపాయలతో రుణమాఫీ చేశాం. 2 విడత - 30-07-24 నాటికి లక్షన్నర వరకు 6,40,823 మంది రైతులకు 6,190.01 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ జరిగింది. 3 విడత %-% 15-08-2024 నాడు రెండు లక్షల వరకు 4,46,832 మంది రైతులకు 5,644.25 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ అయింది. 4 విడత - 30-11-2024 న గతంలో సాంకేతిక లోపాలు, రేషన్ కార్డు లేదా బ్యాంకుల్లో లోపాల వంటి కారణాలతో నిలిచిపోయిన 3,13,897 మంది రైతు కుటుంబాలకు 2747.67 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో వేయడం జరిగింది.దేశ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. ఈ దేశంలోనే ఇదొక రికార్డు. 2018 ఎన్నికల తర్వాత గత ప్రభుత్వం రుణ మాఫీ 4 ఏండ్ల పాటు సాగదీస్తూ విడత వారిగా చెల్లించడంతో వడ్డీలకే పోయిందని, 2018-23 మధ్య ఐదేండ్ల కాలంలో 3,031 కోట్ల మాత్రమే అసలు రుణ మాఫీ చేసింది. గత ప్రభుత్వం 2023 వానాకాలం చెల్లించకుండా వదిలేసిన రైతు బంధు బకాయిలు 7,625 కోట్ల రూపాయల కూడా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెల్లించింది. గతంలో... వరి వేస్తే ఉరి వేసుకోవలసిందే. ధాన్యం కొనుగోలు కేంద్రాలే ఉండవని చెప్పిన పరిస్థితుల నుంచి వరి వేసుకోండి. కొంటామని చెప్పి భరోసా ఇవ్వడంతో పాటు సన్నాలు వేసుకుంటే బోనస్ ఇస్తామని ప్రోత్సహించాం. వర్షాకాలంలో సన్నాలకు బోనస్ ఇచ్చాం. బోనస్ ఒక్కసారి ఇచ్చి వదిలేయడం కాదు. వచ్చే సీజన్ లో కూడా బోనస్ ఇస్తాం. తెలంగాణలో వాడకం ఎక్కువగా ఉన్న, అలాగే దిగుబడి అధికంగా ఉండే తెలంగాణ సోనా, బీపీటీ, హెచ్ఎంటీ వేయాలి. తెలంగాణ ప్రజలు అత్యధికంగా ఈ బియ్యం ఎక్కువగా తింటారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో అన్నం పెట్టనున్నాం. ఆ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని రైతాంగం అధిక వినియోగం ఉన్న సన్న రకాలను వేయాలి. ఇందులో రాజకీయాలు చేసే సందర్భంగా కాదు. ఈ ప్రభుత్వం రైతుల కోసమే ఉన్నది. వ్యవసాయం దండగ కాదు. పండుగ అన్న భరోసా రైతుల్లో కల్పించాలి" అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

తెలంగాణ సేన



## ఉస్మానియా హాస్పిటల్ పరిసరాల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించిన సీఎం



హైదరాబాద్, తెలంగాణ సేన : హైదరాబాద్ నగరంలోని గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా హాస్పిటల్ పరిసరాల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉస్మానియా ప్రస్తుత ఆసుపత్రిని అక్కడి నుంచి మార్చి గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించనున్న నేపథ్యంలో సంబంధిత ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి ప్రధానంగా మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలని, రహదారుల విస్తరణకు వెంటనే సర్వే పనులను ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.ఆ విషయంలో అన్ని శాఖలతో సమన్వయం కోసం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ని నోడల్ అధికారిగా నియమించారు. ఆసుపత్రికి ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గారు, కలెక్టర్ అనుదీప్ గారు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీవీ శోభిత నటి ఆత్మహత్య



హైదరాబాద్, తెలంగాణ సేన : కన్నడ బుల్లితెర నటి శోభిత (32) ఆత్మహత్య చేసుకున్నారు. భర్తతో కలిసి హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నివాసం ఉంటున్న శోభిత ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆమె కన్నడలో పలు సీరియల్స్‌లో నటించి మంచి గుర్తింపుపొందారు. శోభిత భర్త సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. శోభిత మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులు వెల్లడించలేదు. శోభిత మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## శ్రీవారి ప్రసాదాన్ని భక్తిభావంతో నోట్లో వేసుకోబోతే.



భక్తులు పరమ పవిత్రంగా భావించే ప్రసాదాల్లో పురుగు కన్పించడం కలకలం రేపింది. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రము అయిన కొమురవెల్లి మల్లన్న ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిన విషయం తెలిసిందే.. ఇలాంటి ఆలయంలో కూడా భక్తులు తినే ప్రసాదంలో పురుగులు, వెంట్రుకలు రావడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఆలయానికి వచ్చిన ఓ భక్తుడు దర్శనానంతరం ప్రసాదాలను కొనుగోలు చేసి దానిని తినేందుకు ప్రయత్నించి అవాక్కయ్యాడు. పులిహోర ప్రసాదంలో పురుగు కనిపించడమే ఇందుకు కారణం..తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున ఆలయం ఇటీవలికాలంలో ఏదో ఒక వివాదంతో వార్తల్లోకి ఎక్కుతుంది. తాజాగా నేడు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలలో పురుగుల కలకలం రేపింది. అధికారుల నిర్లక్ష్యము కారణంగానే ఇవన్నీ జరుగుతున్నాయని భక్తుల ఆందోళన చెందుతున్నారు. ఇటివలి కాలంలో ఇలా తరుచు స్వామివారి పులిహోర ప్రసాదాలలో పురుగులు..లడ్డు ప్రసాదంలో వెంట్రుకలు వస్తున్నాయని భక్తులు చెబుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లష్కర్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు

హైదరాబాద్, తెలంగాణ సేన : సికింద్రాబాద్ ఏరియాలో వివిధ పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలో హెల్త్ కార్డులను హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్సు ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు నాయకులు ప్రకటించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని నామాల గుండు బిఎన్ఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. సరైన వైద్య సదుపాయం లేక అనేకమంది జర్నలిస్టులు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను హెల్త్ కార్డులను ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. జర్నలిస్టులు తమ హక్కుల సాధన, మనుగడ, అభివృద్ధికి సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సమాజ హితం కోసం తమ కళాన్ని గళాన్ని వినియోగిస్తూ ఎన్నో సమస్యలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి పరమైన నైపుణ్యాలను పెంచుకుంటూ వ్యవస్థ పరిరక్షణ కోసం జర్నలిస్టులు కంకణబద్దులు కావాలని ఆకాంక్షించారు. అన్ని ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో చెల్లుబాటు అయ్యేలా జర్నలిస్టులకు హెల్త్ కార్డులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్, నాయకులు బ్రహ్మానందం, రమేష్ వాల్మీకి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి



ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవ పున్నయ్య, హెచ్ యు జే అధ్యక్ష కార్యదర్శులు బి అరుణ్ కుమార్, బి జగదీశ్వర్, కోశాధికారి బి రాజశేఖర్ తో పాటు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బిజెపి నాయకులు మేకల సారంగపాణి, సికింద్రాబాద్, సనత్ నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలమైన అన్ని ఉత్పత్తి వాగ్దానాలే

**– శ్యాంసుందర్ గౌడ్**



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ : 6గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 66మోసాలు చేసిందని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ లో 6గ్యారెంటీలు, 66మోసాలపై చార్జ్ షీట్ పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్యామ్ సుందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో తేడా ఏమీ లేదని దొందు దొందేనని తెలిపారు. మొదటి గ్యారెంటీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించినట్లు ప్రభుత్వం చెప్పుకుంటుందని కానీ ఆ బసులలో ప్రయాణించిన వారి పరిస్తితి ఎలా ఉందనేది మనకు తెలిసిందేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి, అక్రమాలకు మారు పెరని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నాయకత్వానికి డబ్బులు పంపించడానికే హైడ్రా ను తీసుకు వచ్చిందని అన్నారు. కేవలం ఒక్క సంవత్సరంలోనే ఇంత వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగేదాకా బిజెపి విశ్రమించేది లేదని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ఒడడమే కాకుండా వారికి బాసటగా బిజెపి అండగా నిలుస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పార్లమెంటు కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలు అబద్దాలేనని , ఇప్పటికే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 66 మోసాలు చేసిందని మేకల సారంగపాణి అన్నారు . ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్ది రవీందర్, సీకే శంకర్రావు, కంటోన్మెంట్ కంటెస్టడ్ ఎమ్మెల్యే, వంశ తిలక్, కార్పొరేటర్ చీరాల సుచిత్ర కన్వీనర్లు నాగేశ్వర్ రెడ్డి, రమేష్ రామ్, శ్రీశైలం గౌడ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఆకారం రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజు, అంబాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశంలో పార్లమెంట్ సమావేశాలు

పార్లమెంట్ సమావేశాల్లో ఒక సెషన్ దక్షిణ భారతదేశంలో నిర్వహించాలన్న డిమాండ్ కొత్తగా తెరపైకి వస్తోంది. పార్లమెంట్ ఉభయ సభలు ఏడాదికి మూడు సార్లు సమావేశమవుతాయి. ఇందులో జనవరి నెలాఖరున ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలు మధ్యలో కొన్నాళ్ల విరామంతో రెండు విడతలుగా సాగుతాయి. జులై-ఆగస్ట్ నెలల్లో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు, నవంబర్ %-% డిసెంబర్ మాసాల్లో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల గురించి కూడా అందరికీ తెలిసిన విషయమే. ఈ మూడు సెషన్లలో కనీసం ఒకటైనా దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని దక్షిణాదికి చెందిన వివిధ పార్టీల ఎంపీలు అభిప్రాయపడుతున్నారు. వారులో కొందరు రెండు సమావేశాలను దక్షిణాదిన నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇటు చలి, అటు వేసవి రెండూ కూడా భరించలేని స్థాయిలోనే ఉంటాయి. వర్షాకాల సమావేశాలు జరిగే సమయంలో అత్యధిక ఉక్కపోతను ఎదుర్కోవాల్సి ఉంటే, శీతాకాల సమావేశాల్లో తీవ్రమైన చలితో పాటు ప్రాణాంతక స్థాయిలో వాయు కాలుష్యం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఈ రెండు సెషన్లను దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రతిపాదించారు. ఇప్పటికే ఆయన ట్విట్టర్ ఖాతాలో ఈ మేరకు ఓ పోస్టు చేసిన ఆయన.. దక్షిణాదిన పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత పెంపొందుతుందని వ్యాఖ్యానించారు. గురుమూర్తి పోస్టులో భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన “%ఉష్ట్రశీబస్త్రష్ట్రం శీట ాఱఅనబఱర్‌అఎ ౕఫ్‌వం%” (భాష ప్రయుక్త రాష్ట్రాల ఆలోచనలు) పుస్తకంలో ఈ అంశాన్ని లేవనెత్తారని గుర్తుచేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సైతం పార్లమెంట్ సమావేశాల నిర్వహణ విషయంలో ఉదారంగా ఉండాలని సూచించినట్టు ఆయన పేర్కొన్నారు. 1968లో స్వతంత్ర ఎంపీగా ఉన్న ప్రకాశ్ వీర్ శాస్త్రి ఏకంగా ఈ విషయంపై ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పెట్టారని గుర్తుచేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఈ అంశాన్ని ఆయన లోక్‌సభలో లేవనెత్తేందుకు ఎంపీ గురుమూర్తి ప్రయత్నిస్తున్నారు. జీరో అవర్‌లో చర్చ కోరుతూ ఆయన నోటీసులు ఇచ్చేందుకు కూడా సిద్ధమయ్యారు. గురుమూర్తి ప్రయత్నాన్ని తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ (భువనగిరి) చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశంసించారు. తమ పార్టీ అధిష్టానంతో చర్చించి ఈ విషయంపై తాను కూడా తన వంతు సమర్థించే ప్రయత్నం చేస్తానని చెప్పారు.

## బలహీనపడినా వెనక్కి తగ్గని తుపాను



అమరావతి, డిసెంబర్ 2: గత వారం రోజులుగా దడ పెట్టిస్తున్న ఫెంగల్ తుపాను ఎట్టకేలకు శాంతించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి వద్ద తీరం దాటింది. అయినా దీని ప్రభావం 6 గంటలకు పైగా భీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. ప్రస్తుతం ఇది పుదుచ్చేరి సమీపంలోని కడలూరుకు 30 కిలోమీటర్లు, విల్లుపురానికి 40 కిలోమీటర్లు, చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. సోమవారం రాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారనుంది. ఆ తర్వాత అల్పపీడనంగా మారి నిర్వీర్యం అవుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఫెంగల్ తుపాను ప్రభావంతో ఏపీలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. చిత్తూరు, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిశాయి. కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. గడచిన 24 గంటల్లో తిరుపతి జిల్లా పుత్తూరులో అత్యధికంగా 18.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అదే జిల్లాలోని రాచలపాలెంలో 15.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనలో 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంలో తిరుపతి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఇక్కడ గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. సత్యవేడు, గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తిరుపతిలో మామిడి కాలువ, పాముల కాలువ, కార్వేటి కాలువ, ఈదులకాలువ, సున్నపు కాలువలతో సహా 21 కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వర్షం ప్రభావంతో 116 ఆర్టీసీ సర్వీసులు, గ్రామీణ ప్రాంతాలకు 21 ఆర్టీసీ సర్వీసులు నిలుపుదల చేశారు. మరోవైపు చెన్నైలో ఇంకా తీవ్రంగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. దీంతో నెల్లూరు, తిరుపతి, చిత్తూరు ప్రాంతాల నుంచి చెన్నైకి వెళ్లే పలు బస్సులను రద్దు చేశారు. ఇక సోమవారం కూడా రాష్ట్రంలో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. కృష్ణా జిల్లాలో ఆదివారం కూడా వర్షాలు కురిశాయి. 19,500 ఎకరాల్లో వరి నీటపాలైంది. కోతలు పూర్తయిన చోట్ల ధాన్యాన్ని రోడ్లపై రాశులు పోయగా.. అదీ తడిసిపోయింది. పలు జిల్లాల్లో కంది, మిరప వంటి పంటలు పూత దశలో ఉండటంతో గాలులకు రాలిపోయింది. అకాల వర్షాల వల్ల పంటలు తెగుళ్ల బారిన పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విజయనగరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కోతకు వచ్చిన వరి, రాగి, మొక్కజొన్న పంటలు వానలకు దెబ్బ తిన్నాయి. శ్రీకాకుళంలో చెదురుమదురు జల్లులు పడ్డాయి. తిరుమలలోని రెండో ఘాట్ రోడ్‌లో కొండ చరియలు విరిగిపడ్డాయి. సకాలంలో టీటీడీ సిబ్బంది స్పందించి వాటిని తొలగించింది. ఘాట్ రోడ్లపై దట్టమైన పొగమంచు కమ్మడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వర్షానికి తోడు చలి తీవ్రత పెరగడంతో జనాలు నానాపాట్లు పడుతున్నారు.

## 6 గ్యారంటీలు.. 66 మోసాలు – కాంగ్రెస్ పై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల

హైదరాబాద్ – కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. ‘కాంగ్రెస్ గ్యారంటీల గారడీ’.. 6 గ్యారంటీలు.. 66 మోసాలు పేరుతో బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేసింది.

## డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

త్వరలో దేశవ్యాప్తంగా జరగబోయే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేయనుంది. ఇప్పటి వరకు 543 మంది సభ్యులున్న లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల వాటా 134. అంటే మొత్తం సంఖ్యలో 24.6% వాటా దక్షిణాది రాష్ట్రాలు కలిగి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు, పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ పరిధిలో ఉన్నాయి. అంటే ప్రతి నలుగురు ఎంపీల్లో ఒకరు దక్షిణ భారతదేశానికి చెందినవారని ఈ లెక్క చెబుతోంది. 1971 నాటి జనాభా లెక్కలను అనుసరించి ఏ రాష్ట్రంలో ఎన్ని పార్లమెంట్ స్థానాలు ఉండాలన్నది నిర్ణయించారు. అయితే ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కోసం తీసుకొచ్చిన కుటుంబ నియంత్రణ పథకాన్ని దక్షిణాది రాష్ట్రాలు కఠినంగా అమలు చేస్తే, ఉత్తరాది రాష్ట్రాలు నేటికీ ఏ కోశానా అమలు చేయడం లేదు. దీంతో జనాభా పెరుగుదలలో ఉత్తర దక్షిణ ప్రాంతాల మధ్య తేడా చాలా పెరిగింది. పార్లమెంట్ స్థానాల సంఖ్య పెంచకుండా ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను తాజా జనాభా గణాంకాల ప్రకారం విభజిస్తే దక్షిణాది రాష్ట్రాల సంఖ్యాబలం 134 నుంచి 108కి పడిపోతుంది. ప్రాతినిధ్యం శాతం చూస్తే 20% కి తగ్గుతుంది. అంటే ప్రతి ఐదుగురు ఎంపీల్లో ఒకరు మాత్రమే దక్షిణాదికి చెందినవారు ఉంటారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి ఇప్పుడున్న 42 సీట్లలో 8 సీట్లకు కోత పడి 34కే పరిమితం కావాల్సి ఉంటుంది. 39 సీట్లున్న తమిళనాడులో కూడా 8 సీట్లు కోతపడి 31కి పరిమితం కావాల్సి ఉంటుంది. కేవలం 20 సీట్లే ఉన్న కేరళలో కూడా 8 సీట్ల కోత పడి 12కే పరిమితం కావాల్సి ఉంటుంది. కర్ణాటకలో జనాభా పెరుగుదల మిగతా దక్షిణాది రాష్ట్రాల కంటే కాస్త మెరుగ్గా ఉంది కాబట్టి 28 సీట్లున్న ఆ రాష్ట్రంలో 2 సీట్లు మాత్రమే కోతపడుతున్నాయి.

# ట్యాలెంట్ ఉన్నా కలిసిరాని అదృష్టం

పేద కుటుంబంలో పుట్టి అనేక కష్టాలు ,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ కనబరిచి అనేక మెడల్స్ సాధించింది ఆ యువతి.. కానీ నిజ జీవితంలో మాత్రం కడు పేదరికంతో ఎవరి ప్రోత్సహం లేక పోవడంతో ఓ హోటల్ లో సర్వర్ గా పని చేస్తోంది కుమారి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో కూలి పనులు చేస్తూ జీవించే బండి మల్లయ్య రాజమ్మ దంపతుల ఏకైక కుమార్తె కుమారి వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాణిస్తోంది. ఇప్పటివరకు తమిళనాడు, జార?ండ్, మహారాష్ట్ర, తెలంగాణలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు మెడల్స్ లో ఒకటి వెండి ,మూడు రజితం రాష్ట్రస్థాయిలో 20 బంగారు పతకాలను గెలుచుకుంది మార్చి నెలలో భద్రాచలంలో జరిగిన ఆరు జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ 57 కిలోల విభాగంలోనూ స్వర్ణం సాధించింది.

జాతీయస్థాయిలో తన ప్రతిభ ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది గత నెల 19న హైదరాబాదులో తెలంగాణ జోనల్ స్పోర్ట్స్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 57 కిలోల విభాగంలో ఇల్లందుకు చెందిన కుమారి సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. నవంబర్ 8 నుంచి 10 వరకు ఢిల్లీలో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 57 కిలోల విభాగంలో ఆమె పాల్గొంది. నిరుపేద కుటుంబంలో పుట్టి నేషనల్ స్థాయి వరకు ఎదిగిన కుమారి ప్రేమ వివాహం చేసుకుంది ఆమెకు ఒక కూతురు పేదరికాన్ని వెక్కిరిస్తూ ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వదిలి వెళ్లిపోయాడు. దీంతో కూతురి పోషణ కోసం నేడు..హోటల్లో సర్వర్ గా పని చేస్తుంది. నేషనల్ స్థాయికి సెలెక్ట్ అయిన స్పాన్సర్స్ దొరక్క దిక్కు తోచని స్థితిలో హోటల్లో చేసుకుని జీవనం కొనసాగిస్తుంది.

ఇప్పటికే 40 పథకాలకు పైగా సాధించిన కుమారికి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం వచ్చినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారాయి. తన పేదరిక జీవనాన్ని, ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతోంది కుమారి. ప్రభుత్వం, స్పాన్సర్లు ప్రోత్సహిస్తే పవర్ లిఫ్టింగ్ లో నేషనల్ లెవెల్ లో కూడా పథకాలు సాధిస్తానని చెబుతోంది.

# రోజూ కాజు తింటే ఏమవుతుంది..!



జీడిపప్పు తినడం వల్ల ఎక్కువ కేలరీలే శరీరానికి అందుతాయి. కేలరీలు ఎక్కువగా ఉన్నప్పటికీ జీడిపప్పులు బరువు తగ్గడంలో సహాయపడతాయంటున్నారు పోషకాహార నిపుణులు. జీడిపప్పు ఇతర నట్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేయడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడతాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. కాబట్టి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కాజు అద్భుతమైన చిరుతిండి. అంతేకాదు.. కాజులో ఎక్కువగా ప్రొటీన్, కొవ్వులు, మెగ్నీషియంలు ఉంటాయి.

దీన్ని తినడం వల్ల శరీరంలో మంచి కొవ్వుల నిల్వలు పెరుగుతాయి. కాజులో ఉండే అన్ శాచురేటెడ్, మోనో అన్ శాచురేటెడ్ కొవ్వుల వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దీనిలోని మెగ్నీషియం రక్తపోటును నియంత్రిస్తుంది. జీడిపప్పులో లినోలెయిక్ యాసిడ్, పాల్మిటిక్ యాసిడ్, స్టియరిక్ యాసిడ్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జీడిపప్పులో విటమిన్ ఈతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. కాజును తీసుకోవటం వల్ల ఎముకల ఆరోగ్యం, నరాల పనితీరు మెరుగుపడుతుంది.

అనారోగ్యాలతో బాధపడేవారు జీడిపప్పును క్రమంగా మితంగా తినడంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.కాజులో రాగి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున మీ చర్మానికి ప్రకాశవంతంగా, మెరిసే రూపాన్ని అందించడంలో సహాయపడుతుంది. జీడిపప్పు గింజల నుండి తయారైన జీడిపప్పు నూనె మీ చర్మానికి అద్భుతమైనది. జీడిపప్పు నూనెలో సెలీనియం, జింక్, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ పుష్కలంగా ఉన్నాయి. వారు ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్ అద్భుతమైన ప్రొవైడర్లు కూడా. మెగ్నీషియం కొరత అనేక రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. కాజు రెగ్యులర్ ఉపయోగం మీ మెగ్నీషియం స్థాయిలు సమతుల్యంగా ఉండేలా చేస్తుంది. జీడిపప్పు తినడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# బాలింతలకు ఇచ్చే ఆహారంలో ఈ పదార్థం తప్పక చేర్చండి..



డెలీవరి తరువాత మహిళలకు మంచి పౌష్టికాహారం అందించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు,పాలు,చేపలు వంటివి తప్పనిసరిగా అందించాలని సూచిస్తున్నారు. అయితే, బాలింతలకు పెట్టే ఆహారంలో బంక లడ్డూలను కూడా చేర్చుకోవటం వల్ల మరింత ప్రయోజనం అంటున్నారు నిపుణులు. ఈ లడ్డూల తయారీకి ప్రత్యేకించి బంక దీనినే గోండ్ కటిరా, గోండ్ కతీరా అని పిలుస్తారు.. ఇది లడ్డూలకు ప్రత్యేక రుచిని అందిస్తుంది. డెలివరీ తర్వాత బాలింతలకు ఎంతో బలవర్ధకం అంటున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఇలాంటి లడ్డూలను తినిపిస్తుంటారు చాలా మంది పెద్దలు. ఇంతకీ ఈ గోండ్ కటిరా లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. గోంద్ కటిరా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, డైటరీ ఫైబర్, మెగ్నీషియం వంటి అనేక మినరల్స్‌తో పాటు విటమిన్లు కూడా ఉంటాయి. గోండ్ కటిరా తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే, ప్రొటీన్ మీ కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తుంది. కణజాలాలను రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో, అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడతాయి. వేసవిలో అరికాళ్లు, కాళ్ల మంట సమస్య ఉన్నవారు గోండు కటిరను తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. గోండ్ కటిరా తినడం వలన చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇది ముఖం పై మొటిమలను పోగొట్టడంలో, జుట్టు సమస్యలకు చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. గోండ్ కటీరా చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి చర్మం పొడిబారడం, దురదను తగ్గించడంలో సహాయపడుతుంది. గోండ్ కటిరా కూడా చాలా వరకు ఒత్తిడిని తగ్గించడంలో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.

# రోజూ చిటికెడు వాడితే చాలు.. సమస్యలన్నీ పరార్..!

లవంగాలు, సాజీరా, యాలకులు, దాల్చిన చెక్క, జాజికాయ, జాపత్రి ఇలాంటి సుగంధ ద్రవ్యాలు లేని భారతీయ వంటిల్లు ఉండదనే చెప్పాలి. ఇలాంటి మసాలా దినులెన్నో మన భారతీయులు పురాతన కాలం నుంచి పలు వంటకాల్లో ఉపయోగిస్తున్నారు. వాటిలో ఒకటై జాజికాయలతో వంటలకు చక్కని రుచి, సువాసన వస్తాయి. అయితే జాజికాయల వల్ల మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయని మీకు తెలుసా..?అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి జాజికాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం నుంచి ఉపశమనం కల్పిస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని



రక్షించేందుకు జాజికాయ ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ యాక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి మెదడు కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

కండరాల నొప్పిని దూరం చేయడంలో కూడా జాజికాయ కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్‌తో పాటు నొప్పిని దూరం చేస్తుంది.నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి కూడా జాజికాయ బాగా పనిచేస్తుంది. ఇందులోని మెగ్నీషియం, మిరిస్టిసిన్ వంటి సమ్మేళనాలు ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది. ఇందులోని మెగ్నీషియం, మిరిస్టిసిన్ వంటి సమ్మేళనాలు ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది. నోటి దుర్వాసన సమస్యకు కూడా జాజికాయ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు నోటి దుర్వాసనను తరిమి కొట్టడంలో ఉపయోగడుతుంది. గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో జాజికాయ ఉపయోగపడుతుంది. జాజికాయ పొడి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలును తగ్గిస్తాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది. కిడ్నీ ఆరోగ్యానికి జాజికాయ బెస్ట్ ఆప్షన్‌గా పనిచేస్తుంది. జాజికాయ పొడిని తీసుకోవడం వల్ల లివర్, కిడ్నీల్లో పేరుకుపోయే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జాజికాయ నూనె నొప్పులకు బాగా పనిచేస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి.

# రోజూ ఖాళీ కడుపుతో లవంగాలు తింటే లాభమా?



నోటిపూత, గొంతు నొప్పికి లవంగం ఔషధం. రోజూ లవంగాలు తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ నొప్పిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. లవంగాలను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి.లవంగాలను నమలడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. లవంగాలలోని ఔషధ గుణాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో లవంగాలను నమలడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఖాళీ కడుపుతో లవంగాలను తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు. నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీ బాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు లవంగాలలో పుష్కలంగా ఉన్నాయి. లవంగాలలో సాంప్రదాయ ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది పంటి నొప్పి, నోటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. లవంగాలు జీర్ణక్రియను మెరుగుపరిచే జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటాయి. లవంగాలలో ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి, కె ఉంటాయి. మాంగనీస్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. లవంగాలలో ఉండే యాంటీమైక్రోబయల్ లక్షణాలు తిమ్మిర్లు, అలసట, విరేచనాలు వంటి వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. లవంగం నూనె చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు కూడా బాగా పనిచేస్తుంది. లవంగాలలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. లవంగం నూనె బ్రాంకైటిస్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది.

# రోజూ ఓ కప్పులాగించేయండి.. అనారోగ్య సమస్యలన్నీ మటుమాయం!



స్వీట్‌కార్న్‌లో యాంటీ ఆక్సిడెంట్‌లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను శరీరంలోంచి తరిమికొడతాయి. ముఖ్యంగా బ్రెస్ట్, లివర్ క్యాన్సర్‌కు చెక్ పెట్టడంలో యాంటీ ఆక్సిడెంట్స్ కీలక పాత్ర పోషిస్తాయి.స్వీట్‌కార్న్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వీటిలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, పైల్స్‌తో బాధపడుతున్న వారికి ఈ స్వీట్‌కార్న్ దివ్యౌషధంగా చెప్పాలి. స్వీట్‌కార్న్‌లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, మ్యాంగనీస్, ఐరన్, కాపర్, జింక్ వంటి ఖనిజాలు.. ఎముకలు, కిడ్నీల పనితీరు మెరుగుపడేలా చేస్తాయి. అంతేకాదు.. స్వీట్‌కార్న్‌లలో ఉండే విటమిన్-సి, కెరోటినాయిడ్స్, బయోఫ్లెవనాయిడ్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ బి-12, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు రక్తహీనతకు చెక్ పెడుతాయి. హైబీపీ ఉన్నవారు వీటిని తినడం మంచిది. స్వీట్‌కార్న్ తిన్నాకూడా చాలా వేగంగా జీర్ణమవుతుంది. కాబట్టి శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అధిక ఒత్తిడితో ఇబ్బంది పడుతున్న వారికి స్వీట్ కార్న్ మంచి మందులా పనిచేస్తుంది. అందులో ఉండే ఫినోలిక్ ఫైటో కెమికల్స్ హైపర్ టెన్షన్‌ను తగ్గిండచంలో బాగా పనిచేస్తాయి. స్వీట్‌కార్న్‌లలో ఉండే విటమిన్-సి, కెరోటినాయిడ్స్, బయోఫ్లెవనాయిడ్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ బి-12, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు రక్తహీనతకు చెక్ పెడుతుంది. స్వీట్ కార్న్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ కణాల నష్టం, క్యాన్సర్ నుండి రక్షిస్తుంది.స్వీట్ కార్న్‌లో కెరోటినాయిడ్స్, లుటిన్ ఉంటాయి. దీని వల్ల కంటిశుక్లం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కంటి సంబంధ సమస్యలు రాకుండా చూస్తాయి. స్వీట్ కార్న్‌లో ఉండే విటమిన్ బి1 జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మెదడును చురుగ్గా ఉంచుతుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. స్వీట్ కార్న్ తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ కూడా చర్మానికి ఎంతో మేలు చేస్తుంది.

# భోజనానికి ముందు ఈ పండు తింటే రక్తంలో చక్కెరకు చెక్ !



స్టార్ ఫ్రూట్ కూడా పోషకాలు గని అని చెప్పొచ్చు. ఈ పండులో విటమిన్ సి, బి2, బి6, బి9 విటమిన్లు, ఫైబర్, పొటాషియం, జింక్, ఐరన్, కాల్షియం, సోడియం, ఫోలేట్, కాపర్, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నక్షత్ర ఆకారంలో కనిపించే స్టార్‌ఫ్రూట్ జ్యూసీ జ్యూసీగా ఉంటుంది. బాగా పండిన పండ్లు పసుపురంగులోకి మారి తియ్యగా ఉంటాయి. పచ్చి పండ్లు పుల్లగా ఉంటాయి. ఈ పండులో ఎక్కువ శాతం ఫైబర్, తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థకు మంచిది. స్టార్ ఫ్రూట్స్ శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోకుండా అదుపులో ఉంచుతుంది. అంతేకాదు రక్తంలో పేరుకున్న కొవ్వును కూడా తొలగిస్తుంది. పోషకాలతో నిండిన స్టార్‌ఫ్రూట్.. తక్కువ కేలరీలు కలిగి ఉండి, బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలోని ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. సోడియం, పొటాషియం, ఇతర ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న స్టార్‌ఫ్రూట్స్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సితో పాటు, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెండుగా ఉంటుంది. ఈ కాంబినేషన్ ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఈ పండులో మెగ్నీషియం, ఐరన్, జింక్, మాంగనీస్, పొటాషియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆనారోగ్యాలు రాకుండా రక్షిస్తాయి. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారికి.. ఔషధంలా పనిచేస్తుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి మెండుగా ఉంటుంది.

ఇది ఎముకలు, కండరాల పనితీరు, అభివృద్ధికి కీలకమైన పోషకం. ఇది జీవక్రియను నియంత్రిస్తుంది. హార్మోన్, ఎంజైమ్ స్థాయిలను సాధారణ పరిధిలో ఉండేలా చూసుకుంటుంది.

# షుగర్ పేషెంట్స్ దొండకాయ తినొచ్చా!

కూరగాయల్లో దొండకాయ కూడా ఒకటి. దొండకాయ అంటే చాలా మందికి నచ్చదు. కానీ దొండకాయలో ఉండే లాభాలు అన్నీ ఇన్నీ కావు. శరీర ఆరోగ్యానికి కావాల్సిన కొన్ని పోషకాలు.. దొండకాయలో లభిస్తాయి. దొండకాయలు తీసుకోవడం వల్ల పలు రకాల సమస్యలను తగ్గించుకోవచ్చు. అయితే దొండకాయ తింటే మతి మరుపు వస్తుందని చాలా మంది తినరు.



ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. దొండకాయ తినడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయి. కానీ దొండకాయలో ఎన్ని లాభాలు ఉన్నా.. జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నావరు, మెదడుకు సంబంధించిన సమస్యలతో బాధ పడేవారు దొండకాయలను తినకపోవడమే మంచిది. దొండకాయలోనే కాదు ఈ మొక్క ఆకులు, వేర్లలో కూడా పలు ఔషధ గుణాలు లభిస్తాయి. అయితే ఇన్ని హెల్త్ బెనిఫిట్స్ ఉన్న దొండకాయను షుగర్‌తో బాధ పడేవారు తినొచ్చా? తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుత కాలంలో షుగర్‌తో బాధ పడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. షుగర్‌ను కంట్రోల్ చేసుకోవడం తప్ప.. నయం చేయలేం. కాబట్టి పలు రకాల ఆహారాలు తినడం వల్ల హ్యాపీగా డయాబెటీస్ తగ్గించుకోవచ్చు. దొండకాయ తినడం వల్ల షుగర్ లెవల్స్ అనేవి కంట్రోల్ అవుతాయి. ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు.. శరీరంలో గ్లూకోజ్ నెమ్మదిగా గ్రహించేలా చేస్తాయి. అంతే కాకుండా సెన్సిటివిటీని కూడా పెంచి.. రక్తంలో షుగర్ లెవల్స్ పెరగకుండా చేస్తుంది. డయాబెటీస్‌తో బాధ పడేవారు తరచూ దొండకాయ తింటే.. రక్తంలో గ్లూకోజ్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దొండకాయలతో రసం కూడా తీసుకుని తాగవచ్చు. దొండకాయల ఆకుల రసం తీసుకున్నా కూడా డయాబెటీస్‌ను కంట్రోల్ చేయవచ్చు.

దొండకాయతో ఇతర ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయి. దొండకాయ ఆకుల కషాయం తాగడం వల్ల జ్వరం, కామెర్లు, క్యాన్సర్ సమస్యలను తగ్గించుకోవచ్చు. ఆకులను ముద్దగా చేసి.. చర్మ సమస్యలను నయం చేయవచ్చు. దొండకాయ ఆకులు, కాండంతో కషాయం చేసి తాగితే దగ్గు, ఉబ్బసం వంటి వాటికి కూడా ఉపశమనం కలుగుతుంది. కడుపులో ఉండే పురుగులు బయటకు పోతాయి.



# 6న ఉమర్ ఖలీద్ బెయిల్ పిటిషన్ విచారణ

న్యూఢిల్లీ : ఉపా చట్టం కింద అరెస్టయిన ఉమర్ ఖలీద్‌తో పాటు గుల్ఫిషా ఫాతిమా, ఖాలీద్ సైఫీల బెయిల్ పిటిషన్‌పై డిసెంబరు 6న విచారణ జరగనున్నది. న్యాయమూర్తులు జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ శైలిందర్ కౌర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం దీనిని చేపట్టనున్నది. 2020లో ఢిల్లీ అల్లర్లకు సంబంధించి ఉపా కింద ఈ ముగ్గురూ కేసులను ఎదుర్కొంటున్నారు. తాము సుదీర్ఘ కాలం జైలులో ఉన్నామనీ, దానిని పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వారు ఈ పిటిషన్‌ను వేశారు. వాస్తవానికి ఉమర్ ఖాలీద్ బెయిల్ పిటిషన్‌ను ఈ ధర్మాసనం అక్టోబర్ 7న చేపట్టాల్సి ఉన్నది. కానీ, బెంచ్ సమావేశం విఫలం కావటంతో అది సాధ్యపడలేదు. ఆ తర్వాత పిటిషన్ విచారణ నవంబర్ 25కు జాబితా చేయబడింది. ఈ ఏడాది సెప్టెంబర్ 14తో ఉమర్ ఖాలీద్ నాలుగేండ్లు జైలులో గడిపినట్టయ్యింది. బెయిల్ కోసం దిగువ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పలుమార్లు ఉమర్ ఖాలీద్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది మే 28న దిగువ కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. నాలుగేళ్లలో సుప్రీంకోర్టులో ఆయన బెయిల్ పిటిషన్ 14 సార్లు ఆలస్యమైంది. ఆ తర్వాత ఆయన ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉమర్ ఖాలీద్ తరపు న్యాయవాది కపిల్ సిబల్.. దిగువ న్యాయస్థానంలో దాఖలుచేసేందుకు సుప్రీంకోర్టు నుంచి పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు.

# భగ్గుమన్న పార్లమెంట్

న్యూఢిల్లీ: అదానీ ముడుపుల వ్యవహారం, మణిపూర్ హింస, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో శాంతి భద్రతల ఉల్లంఘన అంశాలపై చర్చించాలని ప్రతిపక్షాల నినాదాల హౌరుతో పార్లమెంట్ దద్దరిల్లింది. ఈ అంశాలపై ప్రభుత్వం చర్చకు నిరాకరించడంతో పార్లమెంట్ నిమిషాల్లోనే సోమవారానికి వాయిదా పడింది. శుక్రవారం తొలుత లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హౌరెత్తించారు. అదానీ ముడుపులు, లంచం వ్యవహారంపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల ఆందోళన నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. కేంద్రం సమాధానం చెప్పాలంటూ ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో పది నిమిషాలకే సభను మధ్యాహ్నం 12 గంటలకు స్పీకర్ వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ప్యానల్ స్పీకర్ దిలీప్ సైకియా అదానీ వ్యవహారం, మణిపూర్ హింస, సంభాల్ హింసపై ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో ప్రతిపక్షాలు తమ ఆందోళనను ఉధృతం చేశాయి. మరోవైపు నేషనల్ ఏఆర్‌టీ అండ్ సరోగసీ బోర్డులో ఇద్దరు మహిళా సభ్యులను నియమించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీన్ని మూజువాణి ఓటుతో ఆమోదించారు.

పది నిమిషాల్లో సభను సోమవారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే కొనసాగింది. సభను చైర్మెన్ జగదీప్ ధన్కర్ ప్రారంభించగా ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన 17 వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. దీంతో ప్రతిపక్షాల నినాదాలతో సభ హౌరెత్తింది. 13 నిమిషాల్లోనే సభను సోమవారానికి వాయిదా వేశారు.

# ఐరాస శాంతి పరిరక్షక కమిషన్‌కి తిరిగి ఎంపికైన భారత్

భారత్ 2025-26 సంవత్సరానికి ఐరాస శాంతి పరిరక్షక కమిషన్ (పిబిసి)కి తిరిగి ఎన్నికైంది. కమిషన్‌లో భారత దేశ ప్రస్తుత పదవీకాలం డిసెంబర్ 31తో ముగుస్తుంది. "భారత్ 2025-26 సంవత్సరానికి యుఎన్ శాంతి పరిరక్షక కమిషన్‌కు తిరిగి ఎంపికైంది. పిబిసి వ్యవస్థాపక సభ్యులిగా, ప్రధాన సహకారిగా, ప్రపంచ శాంతి మరియు స్థిరత్వం కోసం పనిచేయడానికి పిబిసితో తమ సహకారాన్ని కొనసాగించడానికి భారత్ కట్టుబడి ఉంది'' అని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత కమిషన్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. పిబిసి సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలి మరియు ఆర్థిక, సామాజిక మండలి నుండి ఎన్నికైన 31 సభ్యదేశాలను కలిగి ఉంటుంది. ఐరాసలో ఆర్థికసహకారం అందించే దేశాలు, అగ్రదళం, సహకార దేశాలు కూడా సభ్యులుగా ఉంటాయి. యుఎన్ శాంతి పరిరక్షణకు అత్యధిక సిబ్బందిని అందించిన దేశాలలో భారత్ కూడా ఒకటి. ఇది ప్రస్తుతం అబై, సెంట్రల్ అమెరికన్ రిపబ్లిక్, సైప్రస్, డెమోక్రటిక్ రిపబ్లికన ఆఫ్ కాంగో, లెబనాన్ మిడిల్ ఈస్ట్, సోమాలియా, సౌత్ సూడాన్, వెస్ట్రన్ సహారాలో యుఎన్ కార్యకలాపాలకు సుమారు ఆరువేల మంది సైనిక, పోలీస్ సిబ్బందిని మోహరించింది. సుమారు 180మంది శాంతి పరిరక్షకులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. పిబిసి సంఘర్షణ ప్రభావిత దేశాలలో శాంతి ప్రయత్నాలకు మద్దతు ఇచ్చే అంతర ప్రభుత్వం సలహా సంస్థ. విస్తృత శాంతి అజెండాలో అంతర్జాతీయ సంఘం సామర్థ్యానికి కీలకంగా, అదనంగా పనిచేస్తుంది.

# జిడిపి వృద్ధి గణాంకాలు..

## ఊహించిన దానికంటే దారుణంగా ఉన్నాయి



న్యూఢిల్లీ : ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో జిడిపి వృద్ధి రేటు 5.4 శాతానికి పడిపోయిందని కేంద్ర గణాంకాల శాఖ శుక్రవారం విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ఈ నేపథ్యంలో జిడిపి వృద్ధిరేటు ఊహించిన దానికంటే దారుణంగా పడిపోయిందని శనివారం కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఇదేక్రమంలో వినియోగం 6 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోందని ఆయన ఆరోపించారు. జిడిపి పడిపోవడానికి ప్రధాన కారణం.. కార్మికుల వేతనాల్లో పెరుగుదల లేకపోవడమేనని.. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం వాస్తవాలను గుర్తించడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని మోడీ ఎప్పుడూ కూడా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ప్రజల్లో హైప్‌ని సృష్టించారని ఈ మేరకు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, జిడిపి తగ్గడానికి గల కారణాలపై నరేంద్ర మోడీ, ఆయన చీర్‌లీడర్‌లు ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తున్నారు. అయితే ముంబైకి చెందిన ప్రముఖ ఆర్థిక సమాచార సేవల సంస్థ నవంబర్ 26వ తేదీన విడుదలన చేసిన 'లేబర్ డైనమిక్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్' తాజా నివేదిక జిడిపి పడిపోవడానికి గల అసలు కారణాన్ని వెల్లడిస్తోంది. ఆ నివేదికలో కార్మికుల వేతనాల్లో పెరుగుదల లోపించిందని స్పష్టంగా తెలియజేస్తోందని రమేష్ అన్నారు. మొత్తంగా నిజవేతనం వృద్ధి గత ఐదేళ్లలో జాతీయ స్థాయిలో 0.01 శాతం పడిపోయిందని తాజా నివేదిక తెలిపింది.

ఈ ఐదేళ్లలో హర్యానా, అస్సాం, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని కార్మికుల నిజ వేతనాలు తగ్గాయి. ప్రతి భారతీయుడు గత పదేళ్ల క్రితం కంటే.. ఇప్పుడు తక్కువగా కొనుగోలు చేసే పరిస్థితిలో ఉన్నాడు. ఇదే జిడిపి మందగమనానికి కారణం అని ఆయన స్పష్టం చేశారు.

# అది అమెరికా న్యాయ శాఖ, ప్రైవేట్ సంస్థల లీగల్ సమస్య



న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారం పార్లమెంటును పట్టి కుదిపేస్తుంటే అది అమెరికా న్యాయశాఖ, ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన లీగల్ సమస్యగా భారత్ కొట్టి పారేసింది. దీనిపై మాకు ఎవరినుంచి ఎలాంటి అభ్యర్థనలు రాలేదని చెప్పింది. మోడీ అత్యంత సన్నిహితుడైన వివాదాస్పద వ్యాపార వేత్త గౌతమ్ అదానీపై అమెరికా న్యాయశాఖ అభియోగాలను మోపిన వారం రోజులకు తీరికగా స్పందించిన విదేశాంగ శాఖ ఆకుకు అందని పోకకు పొందని రీతిలో ఈ వ్యాఖ్యలు చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వీక్లీ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ అదానీపై అభియోగాలకు సంబంధించి మాకు ఎలాంటి సమాచారం రాలేదని సమాధానం దాటవేసే యత్నం చేశారు. ఈ విషయంలో అమెరికాతో ఎలాంటి సంభాషణలు కానీ, సంప్రదింపులు కానీ భారత్ జరపలేదని చెప్పారు. అదానీ, ఆయన ఆరుగురి అధికారులకు సమన్లు, అరెస్టు వారెంట్లు అమెరికా కోర్టు జారీ చేసిందా అని విలేకరులు అడగ్గా, ఎలాంటి విజ్ఞప్తులు మాకు అందలేదని జైస్వాల్ ముక్త సరిగా సమాధానమిచ్చారు. అటువంటి అభ్యర్థన ఏదైనా వస్తే, దానిలో మెరిట్‌ను బట్టి చట్టపరమైన పరస్పర సహకార విషయం పరిశీలిస్తామని అన్నారు.



# ముప్పు నీడన ట్రంప్

అస్తానా : అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికీ ముప్పు నీడనే ఉన్నారని రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచార సమయంలో ట్రంప్, ఆయన కుటుంబం అత్యంత అనాగరికమైన పద్ధతుల్లో దాడులను ఎదుర్కొనాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. కలెక్టివ్ సెక్యూరిటీ ట్రియటీ ఆర్గనైజేషన్ (సిఎస్‌టిఓ) సదస్సు ముగింపు సందర్భంగా కజకస్తాన్ రాజధాని అస్తానాలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పుతిన్ మాట్లాడారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయొంలో పదే పదే ట్రంప్‌పై హత్యా యత్నాలు చోటుచేసుకున్నాయని, చిన్నారులతో సహా ట్రంప్ కుటుంబాన్ని ఇలా రాజకీయ ప్రత్యర్థులు లక్ష్యంగా చేసుకున్నాయని, అయితే ట్రంప్ ఇప్పటికీ ముప్పు నీడనే ఉన్నారని పుతిన్ వ్యాఖ్యానించారు. ఇప్పటికీ ఆయనకు రక్షణ లేదన్నది తన ప్రగాఢ అభిప్రాయమని చెప్పారు. అనుభవజ్ఞుడు, మేథావి అయిన ట్రంప్ ఇలాంటి దాడలను జాగ్రత్తగా ఎదుర్కొగలరని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత జులై 13న పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచార సందర్భంగా ట్రంప్‌పై హత్యా యత్నం జరిగిన సంగతి తెలిసిందే.

# కాల్పుల విరమణ ఉల్లంఘనలు ఆపండి



బీరుట్ : హిజ్బుల్లాతో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయిల్ తాజాగా వైమానిక దాడికి పాల్పడిన నేపథ్యంలో ఇటువంటి ఉల్లంఘనలను ఆపేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలని లెబనాన్ ప్రధాని నజీబ్ మికాతి కోరారు. ఫ్రెంచి అధ్యక్షులు మాక్రాన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ మికాతి ఈ విజ్ఞప్తి చేశారు. బుధవారం తెల్లవారు జాము నుండి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన లెబనాన్‌లో తాజా పరిస్థితుల గురించి వారు మాట్లాడుకున్నారు. ఒప్పందం కుదిరేలా సహకరించినందుకు ఆయన మాక్రాన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఒప్పందాన్ని ఉల్లంఘించి గురువారం జరిగిన దాడిలో గణనీయంగా నష్టం జరిగిందని, పలువురు గాయపడ్డారని మికాతి తెలిపారు. కాగా హిజ్బుల్లానే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఇజ్రాయిల్ ఆర్మీ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లో పలు ప్రాంతాల్లోకి వాహనాలు వచ్చాయని తెలిపింది. అందుకే తాము హెచ్చరికగా కాల్పులు జరిపామని వెల్లడించింది. అయితే తైబె గ్రామంపై ఇజ్రాయిల్ డ్రోన్‌తో జరిపినదాడిలో నలుగురు గాయపడ్డారని లెబనాన్ మిలటరీ తెలిపింది.

# చెన్నైఎయిర్‌పోర్టు మూసివేత



చెన్నై : ఫెంగల్ తుఫాను ప్రభావంతో కురుస్తోన్న భారీ వర్షాల కారణంగా.. చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. బలమైన ఈదురుగాలులు,
భారీ వర్షాల నేపథ్యంలో శనివారం సాయంత్రం 5 గంటల వరకు చెన్నై ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే శుక్రవారం నుంచి విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు పలు ఎయిర్‌లైన్లు ప్రకటించాయి. కొన్ని విమానాలు ఆలస్యంగా నడిచాయి. తాజాగా ఎయిర్‌పోర్టులో కార్యకలాపాలను ఆపడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం సాయంత్రం నాటికి ఈ తుపాను తీరం దాటుతూ ఉధృతంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే సహాయక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వెల్లడించారు. తుపానును ఎదుర్కొనేందుకు సంసిద్ధత చర్యలను ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అటు పుదుచ్చేరిలోనూ భారీ వర్షాల కారణంగా సముద్రం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. అక్కడి ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రభుత్వం సూచించింది.

# ఆశా వర్కర్లను రెగ్యులర్ చేయాలి

న్యూఢిల్లీ: ఆశా వర్కర్లు, ఫెసిలిటేటర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యూఎఫ్‌ఎఫ్‌ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద సీఐటీయూ అనుబంధ ఏడబ్ల్యూఎఫ్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వేలాది మంది ఆశా వర్కర్లు, ఫెసిలిటేటర్లు 'ఆశా సంఘర్ష్ ర్యాలీ' నిర్వహించారు. సామాజిక భద్రత కల్పించాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మార్చ్‌లో సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె.హేమలత మాట్లాడుతూ కార్పొరేట్, మతతత్వ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను మార్చేందుకు ఉమ్మడి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మోడీ సర్కార్ కార్మికుల హక్కులను హననం చేస్తోందని, అందులో భాగంగానే లేబర్ కోడ్‌లను తీసుకొస్తుందని విమర్శించారు.

కార్మికుల సామాజిక భద్రతను గాలికి వదిలేసిన మోడీ సర్కార్ మెడలు వంచాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన పోరాటాలు చేస్తున్న ఆశా వర్కర్లను ఆమె అభినందించారు. జాతీయ స్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. ఏడబ్ల్యూఎఫ్‌ఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి మధుమిత బందోపాధ్యాయ మాట్లాడుతూ చార్టర్ ఆఫ్ డిమాండ్లు, సమస్యలను వివరించారు. సంఘం ఇప్పటివరకు చేసిన పోరాటాలు, విజయాలను తెలిపారు.

# దూసుకొస్తున్న ఫెంగల్ తుఫాను తమిళనాడులో భారీ వర్షాలు

చెన్నై: శనివారం మధ్యాహ్నానికి ఫెంగల్ తుఫాను పుదుచ్చేరికి దగ్గరగా రానుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం(ఆర్.ఎం.సి) ప్రకటించింది. తీరం దాటే సమయంలో గంటకు 90కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఏడు తీరప్రాంత జిల్లాల్లో అత్యంత భారీ వర్షపాతాన్ని సూచించే రెడ్ వాతావరణ హెచ్చరికను ఆర్.ఎం.సి జారీ చేశారు. ఇతర జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే జిల్లాల్లో మొత్తం 2,229 శిబిరాలు ప్రారంభించారు. నాగపట్నం, తిరువారూర్ జిల్లాలకు చెందిన 470 మందికి పైగా ప్రజలను ఆరు సహాయ శిబిరాలకు తరలించారు. ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే జిల్లాల్లో మొత్తం 2,229 శిబిరాలు తెరవబడ్డాయి. సముద్ర తీర ప్రాంత జిల్లాల్లో అధికారులు జారీ చేసిన సలహా మేరకు 4,100కు పైగా మత్స్యకార పడవలు తిరిగొచ్చాయి. కురిసిన వర్షానికి నేలకూలే చెట్లను తొలగించడానికి హైడ్రాలి, టెలిస్కోపిక్ పరికరాలతో సహా 489 ప్రత్యేక యంత్రాలను సిద్ధం చేశారు. రైల్వే వంతెన పనుల కోసం తాత్కాలికంగా మూసివేయబడిన గణేశపురం మినహా మిగిలిన 22 సబ్‌వేలు పని చేస్తున్నాయి. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ 329 సహాయ కేంద్రాలను సిద్ధం చేసింది. వాటిలో ఆహారం, నీరు మరియు పారిశుద్ధ్య సౌకర్యాలు ఉన్నాయి. 103 బోట్ల ద్వారా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అక్టోబర్ 15 నుంచి ఇప్పటి వరకు 2,615 వైద్య శిబిరాల ద్వారా 1.39 లక్షల మంది లబ్ధి పొందారు.

# తటస్థంగా వ్యవహరించాలి

న్యూఢిల్లీ: హింస, ప్రాణ నష్టం, అరెస్టులు, మతోన్మాద ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పూర్తిగా తటస్థంగా వుంటూ శాంతి సామరస్యతలను కాపాడాల్సిందిగా ఉత్తరప్రదేశ్ పోలీసులకు, సంభాల్ జిల్లా యంత్రాంగానికి సుప్రీం కోర్టు శుక్రవారం కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. 16వ శతాబ్దంలో ఆలయాన్ని ధ్వంసం చేసి దానిపై మసీదును నిర్మించారనే వాదనలను నిర్ధారించేందుకు సర్వే చేపట్టాల్సిందిగా సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి. కాగా, తమ ముందున్న కార్యకలాపాలను నిలిపివేయాల్సిందిగా సివిల్ కోర్టును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్‌లతో కూడిన బెంచ్ ఆదేశించింది. సివిల్ కోర్టు అడ్వకేట్ కమిషనర్ రూపొందించిన మసీదు సర్వే నివేదికను సీల్డ్ కవర్‌లో వుంచాల్సిందిగా సుప్రీం కోర్టు ఆదేశించింది. పిటిషనర్, మసీదును నిర్వహించే సంభాల్ షాహి జామా మసీద్ కమిటీపై సుప్రీం కోర్టు పలు చట్టపరమైన చర్యలు తీసుకుంది. సర్వే నిర్వహించాలని లేదా ఆదేశాలు సవరించాలని లేదా అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని కోరుతూ నవంబరు 19న సివిల్ కోర్టు పరోక్షంగా ఇచ్చిన ఆదేశాలను తోసిపుచ్చేందుకు సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని 13వ నిబంధనలోని 9వ ఆదేశాల కింద కమిటీ పిటిషన్ దాఖలు చేయవచ్చని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా చెప్పారు. కమిటీ దాఖలు చేసే పిటిషన్‌పై హైకోర్టు విచారించేవరకు ఎలాంటి కార్యకలాపాలను విచారణా కోర్టు చేపట్టరాదని బెంచ్ స్పష్టం చేసింది. సివిల్ కోర్టు ఆదేశాలపై పిటిషన్ దాఖలైతే మూడు రోజుల్లోగా దానిని విచారణాంశాల జాబితాలో చేర్చాలని కోరింది. ఈలోగా ఈ కేసులో ఎలాంటి పరిణామాలు జరుగుతున్నాయో సుప్రీం కోర్టు పర్యవేక్షిస్తూ వుంటుందని అధికారులు తెలుసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 6తో ప్రారంభమయ్యే వారంలో కమిటీ పిటిషన్‌ను విచారణకు చేర్చాలని సీజేఐ ఆదేశించారు.

# తప్పుడు వార్తలపై కేరళ సిపిఎం లీగల్ నోటీసు

తిరువనంతపురం : ఎస్‌డిపిఐ మద్దతుతో రాష్ట్రంలోని నాలుగు స్థానిక ప్రభుత్వ సంస్థల్లో ఎల్‌డిఎఫ్ అధికారంలో ఉందని తప్పుడు వార్తను ప్రచురించిన మలయాళ మనోరమ దినపత్రికకు కేరళ సిపిఎం లీగల్ నోటీసు పంపింది. మలయాళ మనోరమ కంపెనీ, ప్రింటర్ అండ్ పబ్లిషర్ జాకబ్ మాథ్యూ, చీఫ్ ఎడిటర్ మమ్మన్ మాథ్యూ, ఎడిటర్ ఫిలిప్ మాథ్యూ, మేనేజింగ్ ఎడిటర్ జాకబ్ మాథ్యూ, ఎడిటోరియల్ డైరెక్టర్ జోస్ పనచిప్పురంపై కేరళ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవీ గోవిందన్ లీగల్ నోటీసు పంపారు. తిరువనంతపురం నగరూర్ గ్రామ పంచాయతీ, పతనంతిట్ట మున్సిపాలిటీ, కొట్టంగల్ గ్రామ పంచాయతీ, నగరూర్‌లోని పాలక్కాడ్ ఒంగళ్లూరు గ్రామ పంచాయతీలలో సీపీఐ(ఎం) అధికారంలో ఉందని నవంబర్ 26న వార్తలు వచ్చాయి. నగరూరు, ఒంగళ్లూరులో ఎల్‌డీఎఫ్‌కు మెజారిటీ ఉంది. పతనంతిట్ట మున్సిపాలిటీలో ఇండిపెండెంట్లు ఎల్‌డిఎఫ్‌కు మద్దతు పలికారు. ఈ వాస్తవాలు, వివరాలపై స్పష్టత ఇవ్వకుండా మనోరమ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వార్తలు ఇచ్చిందని పేర్కొన్నారు.

# సినిమా

## ఆఖరి అధ్యాయం మొదలు..

**'హరిహర వీరమల్లు' షూటింగ్‌లో జాయిన్ అయిన పవన్ కల్యాణ్**

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





## ఓటీటీలోకి వరుణ్ తేజ్ 'మట్కా'


విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బర్మా నుంచి వైజాగ్‌కు శరణార్థిగా వస్తాడు వాసు (వరుణ్ తేజ్). ఓ హత్య చేసి చిన్నతనంలోనే జైలుకు వెళ్తాడు. అక్కడ రాటు తేలిపోతాడు. వాసు జైలు నుంచి విడుదలయ్యాక పూర్ణ మార్కెట్ లో కొబ్బరికాయల వ్యాపారి అప్పలరెడ్డి (అజయ్ ఘోష్) దగ్గర పనికి చేరతాడు. ఈ క్రమంలో చోటు చేసుకున్న ఓ గొడవలో కె.బి (జాన్ విజయ్) రౌడీ గ్యాంగ్‌ను ఎదురించిన వాసు.. అక్కడి నుంచి పూర్ణ మార్కెట్‌కు నాయకుడిగా, మట్కా కింగ్‌గా ఎలా ఎదిగాడు ? అనేది మిగతా కథ.

### నందమూరి నాలుగో తరం..

## ఎన్టీఆర్ హీరోయిన్‌ను పరిచయం చేసిన వైవీఎస్ చౌదరి

నందమూరి ఫ్యామిలీ నుంచి తెలుగు ఇండస్ట్రీలోకి నాలుగో తరం ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు నందమూరి తారకరామారావును వైవీఎస్ చౌదరి హీరోగా పరిచయం చేయబోతున్నాడు. 'న్యూ టాలెంట్ రోర్స్' బ్యానర్‌పై వైవీఎస్ చౌదరి సతీమణి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఆస్కార్ విజేతలు కీరవాణి సంగీతం, చంద్రబోస్ సాహిత్యాన్ని అందించబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి నందమూరి తారకరామారావు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా హీరోయిన్‌ను కూడా పరిచయం చేసింది చిత్రబృందం. ఈ మూవీలో ఎన్టీఆర్ సరసన.. తెలుగమ్మాయి వీణ రావు నటించబోతుంది అంటూ పరిచయం చేశారు మేకర్స్. ఈ సందర్భంగా వీణ రావు ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు. ఇక వీణ గురించి వైవీఎస్ మాట్లాడుతూ.. కొత్తవారిని పరిచయం చేయడంలో ఈ వైవీస్ ఎప్పుడు ముందుంటాడు. తన కెరీర్‌లో ఎంతోమంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేశాను. ఇప్పుడు వీణతో పాటు ఎన్టీఆర్‌ని కూడా పరిచయం చేయబోతున్నా. వీణ ఈ సినిమాతో పాటు మరెన్నో సినిమాలు చేయాలని కోరుకుంటున్నా అంటూ చెప్పుకోచ్చాడు.






## రామ్ చరణ్ సినిమాలో 'మీర్జాపూర్' మున్నా భయ్యా

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేండు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్యు పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేండు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332